18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 05 మార్చి 2025 | పేజీలు 13





# ఎక్సైజ్.. నో ఎక్సర్ సైజ్!

ఎక్సైజ్.. ఆ పేరు చెబితే చాలు ఎవరికైనా గుర్తొచ్చేది ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే శాఖ అని. అంతటి శాఖను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం సైతం బోలెడంత మంది సిబ్బందిని కూడా నియమిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ సిబ్బంది చేయాల్సిన పనులు ప్రస్తుతం అటకెక్కించి నట్లే కనిపిస్తోంది.

అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్

అనంతపురం అర్బన్ పరిధిలో.. పై కనిపిస్తున్నవన్నీ కూడా అనధికారికంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసుకున్న వైన్ షాప్ లే




04



- హద్దులు దాటిన వైన్ షాపుల నిర్వహణ
- అచ్చోటనే అనధికారిక పర్మిట్ రూములతో మందుబాబులకు ఆతిథ్యం
- వ్యాపారం ఢీలతో తలలు పట్టుకుంటున్న బార్ అండ్ రెస్టారెంట్లు
- చూసి చూడనట్టుగా ఆ శాఖ ఉన్నతాధికారులు
- ఇబ్బందులు పడుతున్న అన్ని వర్గాల ప్రజానీకం




# దొంగ బంగారంతో జీరో వ్యాపారం..?

స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్ లో ఎక్కడ చూసినా బంగారు షాపులు వెలిశాయి. కర్ణాటక దొంగలకు అడ్డాగా మారిన హిందూపురం. పట్టణంలోని కొన్ని లాడ్జి ల్లో సూట్ రూము ల్లో కర్ణాటక దొంగలు మకాం వేస్తున్నట్లు సమాచారం.

మిగతా 3లో

కర్ణాటక దొంగలకు అడ్డగా మారిన హిందూపురం ...

కర్ణాటకలో దొంగలించిన సొత్తు హిందూపురంలో విక్రయిస్తున్న దొంగలు...

హిందూపురం మేజర్ న్యూస్:

హిందూపురం పట్టణం సరిహద్దు కర్ణాటక ప్రాంతాలైన బెంగళూరు చిక్కబళాపురం, తుమకూరు, చిత్రదుర్గం,మధుగిరి, పావగడ ప్రాంతాల్లోని దొంగలకు హిందూపురం అడ్డాగా మారింది. ఈ ప్రాంతాల్లో దొంగలు దొంగలించిన బంగారు ఆభరణాలను హిందూపురంలో బంగారు దుకాణాలో



# అరుణిమపై విచారణ షురూ..!!

04

గతంలో మాదిరే తొక్కిపెడతారా..?

విద్యుత్ శాఖ అధికారుల పారదర్శక విచారణకు ఇదో సవాల్..!!



# జెసి కుటుంబం ప్రత్యేక చొరవ..

- తాడిపత్రిలో పర్యటించిన కేంద్ర ఆర్కాలజీ అధికారులు
- బుగ్గ రామలింగేశ్వర స్వామి, చింతల వెంకటరమణ స్వామి దేవాలయాల పరిశీలన..
- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి.. చైర్మన్ ప్రభాకర్ రెడ్డి చొరవకు ప్రశంసలు

08

## మునిసిపల్ టౌన్ ప్లానింగ్‌లో

# అవినీతి జలగలు

నిబంధనలకు విరుద్ధంగా కాంప్లెక్స్ లు



- టౌన్ ప్లానింగ్ ప్రణాళిక విభాగంలో అ ఇద్దరిదే హవా
- అనుమతులు గోరంత... నిర్మాణాలు కొండంత
- అడ్డుగోలుగా అక్రమ కట్టడాలు... ప్రభుత్వం ఆదాయానికి లక్షల్లో గండి
- చేయి తడిపితే చాలు అక్రమం సక్రమమే
- భవనం బట్టి రేటు నిర్ణయం
- అక్రమ వసూళ్లులో సిబ్బంది
- నోటీసులతో సరిపేడుతున్న అధికారులు

గుత్తి, మేజర్ న్యూస్ :

**అక్రమ కట్టడాలు ఇలా ..**

గుత్తి మునిసిపాలిటీలోని గుత్తి, గుత్తి ఆర్‌యస్‌లో బ్యాంక్ ఉద్యోగి గృహ నిర్మాణం చేపట్టాడు వాటికి మునిసిపల్ సరైన అనుమతులు లేకపోవడంతో పాటు అ ఉద్యోగి ఏకంగా ప్రక్కన మురికి కాలువ స్థలం అక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్న పట్టించుకోరు. మరోకరు గుత్తి ఆర్‌యస్ అయప్ప స్వామి దేవాలయ సమీపంలో రోడ్డు అక్రమించి అక్రమ కట్టడాలును తోలగించాలని పలువురు పిర్యాదు చేసిన పట్టించుకొని ఆధికారులు అదేవిధంగా అనంతపురం రోడ్డు తాడిపత్రి రోడ్డు ఇరవైపుల వ్యాపారవేత్తలు బారీ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు.

అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన ఆధికారులే అడ్డదారిలో అవినీతికి పాల్పడుతున్నారు. అక్రమ వసూళ్లుకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. భవన నిర్మాణాపు యాజమానులతో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిసిపల్ చట్టంలో లొసుగులను అనుకులంగా మలచి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. ఆధికారులకు చేయి తడిపితే ఎన్ని అంతస్థులైన నిర్మించుకోవచ్చుననే భావన భవన నిర్మాణాధారుల్లో ఏర్పడింది. నిబంధనల కు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాల ను తోలగించకుండా అధికారులు బేరసారాలతో చక్కబేడుతున్నాట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

04



అడ్డుగోలుగా నిర్మాణం సాగుతున్న భవనం

## నూతన టూర్ బస్సు ప్రారంభం




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :మండలంలో నిప్రముఖ పుణ్యక్షేత్రాలకు, వెళ్లే యాత్రికుల కు మండల పరిధిలో నూతనంగా టూర్ బస్ నూతనంగా ప్రారం భించారు. ఈ బస్ ఆల్ ఇండి యా పర్మెంట్ కలదు ఇది పుస్ బ్యాక్ సీటు కలదు డీజే మ్యూజిక్ బస్ లో అమర్చారు. సంప్రదించ వలసిన అడ్రెస్స్ ఎస్ కే బి ఆఫీసు బృందావన లాడ్జ్.కొత్త బస్టాండ్ ఎదురుగా బళ్ళారి కాంటాక్ట్ ఫొన్ : 6301488269, 9491743377.

## కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి నూతన స్తంభాలను అమర్చిన అధికారులు

### సూర్య వార్తకు స్పందన



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం కనేకల్ నుండి మాల్యముకు పోయే ఆర్ అండ్ బి దారిలో కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను నూతన స్తంభాలను అమర్చిన విద్యుత్ అధికారులు. మంగళవారం రోజు సూర్య పత్రికలో "కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టించుకోని అధికారులు" అనే వార్త ప్రచురణమైంది. స్పందించిన విద్యుత్ అధికారులు మంగళవారం ఏడు నూతన విద్యుత్ స్తంభాలను నాటి విద్యుత్ వైరును లాగారు. స్తంభాలు నాటడం వలన ఈ దారిలో పోయే గడ్డి ట్రాక్టర్లకు పక్కనే ఉన్న మాగానాల రైతులకు ప్రమాదం తప్పినట్లే. గత సంవత్సరం నూతన రోడ్డు వేయడం వలన పాత విద్యుత్ స్తంభాలు మట్టిలో కూరుకుపోయి గడ్డివాములకు తగులుతూ ఉండేవి ఈ సంవత్సరంలో కూడా అక్కడే గడ్డి ట్రాక్టర్ విద్యుత్ తీగలు తగిలి కాలిపోయింది. దాదాపు సంవత్సరం తర్వాత స్పందించి నూతన స్తంభాలను నాటడంతో రైతులు దారిలో పోయే ప్రజలు హర్షం వ్యక్తపరిచారు. ఏఈ శంకర్ నాయక్ చొరవతోనే ఈ పనులు జరిగినట్లు రైతులు తెలిపారు.

## సికిల్ సెల్ వ్యాధి ప్రాణాంతకం...

### అప్రమత్తంగా ఉండి చికిత్స చేయించుకోవాలి

### జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్ రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సికిల్ సెల్ వ్యాధి ప్రాణాంతకమని, సికిల్ రక్త కణాలు వంపు తిరిగి ఉండడం వల్ల సన్నటి రక్తనాళాల్లో సక్రమంగా రక్తం ప్రవహించక శరీర భాగాలకు ఆక్సిజన్ అందడం తగ్గి పోతుందని, సికిల్ సెల్ వ్యాధి బాధితులు అప్రమత్తంగా ఉండి తగిన చికిత్స తీసుకోకపోతే తక్కువ వయస్సులో పది, పదిహేనేళ్లు లోపు చనిపోతారని జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ ప్రాథమిక మండల ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు, వార్డులను తనిఖీ చేశారు. ఎల్‌సిడిసిడి, ఆర్ సి హెచ్, లెప్రసి, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు, మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, జనని శిశు సంక్షేమ కార్యక్రమాలు, గర్భవతులకు ప్రభుత్వం అందించే కిల్కారి సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యు సికిల్ సెల్ గాను, ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు గా భావించాలన్నారు. సికిల్ రక్త కణాలు నశించి పోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురవుతారని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి ఉన్న బాధితులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ ఫ్లోరిసిస్ ప్రివినేషన్ ఇంచార్జ్ ఆంజనేయులు, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీల, ఏఎన్ఎం, ఎమ్ ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టండి - ఆర్డీవో శ్రీనివాస్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి మహారథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ఉత్సవాలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, గవి మఠం సహాయ కమిషనర్ రాణి, మిగిలిన అన్ని శాఖల అధికారులతో ఈనెల మార్చి 9వ తేదీ జరగనున్న గవి మఠం రథోత్సవ ఏర్పాట్ల నిర్వహణ పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేలాదిగా భక్తజనం తరలి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించా లన్నారు. తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, పార్కింగ్ వసతి, చలువ పందిళ్ళ ఏర్పాటు తదితర వసతులు కల్పించాలని తెలిపారు. బ్రహ్మరథం సజావుగా లాగేందుకు రహదారి వెంబడి గ్రావెల్ మట్టితో చదును చేయించాలని సూచించారు. పోలీసులు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి చర్యలు చేపట్టాలని కోరారు. అగ్ని ప్రమాదాలు, విద్యుత్తు ప్రమాద ఘటనలు నివారణకు



అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. దేవాదాయ శాఖ ఈ ఆధ్వర్యంలో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా వాటి నిర్వాహకులకు ముందస్తు సమాచారం అందిం చాలని సహాయ కమిషనర్ రాణికి తెలిపారు. అవసరమైతే ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి, స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. లంకా దహనం సందర్భంగా నిర్ణీత సభ్యులను మాత్రమే లోపలికి అనుమతించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు, ఎంపీడీవో రవి ప్రసాద్, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఈ ఐజయ్య, ఆర్టీసీ డిఎం హంపన్న, రమణమ్మ, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది సుంకన్న, ఆర్ ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, కరిబసీ, వెంకటేశులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ నైపుణ్య పరీక్ష



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంగ్లీష్ అసెస్మెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ ను అంచనా వేసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమానికి వీసా గ్లోబల్, అబ్రాడ్ ఫోకస్ సంస్థల డైరెక్టర్లు రాజ్ కుమార్ అపర్ణ, అలాగే కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్, ఫిలిప్స్ హాజరయ్యారు. విద్యార్థులకు కార్పొరేట్ రంగం, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ఈ కార్యక్రమ లక్ష్యం. కార్యక్ర మాన్ని కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ వహీదా పర్వీన్ నిర్వహించారు. ఈ పరీక్షలో సుమారు 730 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ ప్రొఫిషి యెన్సీ టెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సెల్ నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థుల ను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు, ఏవో డాక్టర్ మనోహర్ రెడ్డి తదితరులు ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ తరహా కార్యక్రమాలను ఇంకా ప్రోత్సహిస్తామని వారు తెలిపారు.

## యువతి, యువకులకు నిర్దేశిత వయస్సు నిండాకే పెళ్లిళ్లు చేయాలి

### వైద్యాధికారి డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళు , అబ్బాయిలకు 21 ఏళ్లు నిండాకే పెళ్లిళ్లు చేయాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఆషా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివాహ వయస్సు, పౌష్టికాహారం, టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణ, వడదెబ్బ, కీటక జనిత వ్యాధుల నివారణ పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ బాలవివాహాలను నిర్మూలించడం మనందరి బాధ్యతగా భావించాలని తెలిపారు. నిర్దేశిత వయస్సు లోపు పెళ్లిళ్లు చేస్తే బాల్యవివాహాలుగా పరిగణించి, ఇలాంటి చర్యలకు పాల్పడిన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులకు రెండేళ్లు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు కలుగుతాయని, ముఖ్యంగా టీనేజ్ ప్రెగ్నెన్సీ కలిగి తల్లి, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు గుర్తు చేశారు. ఆడవారిలో రక్తహీనత రాకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ లు శేఖర్, స్వర్ణలత, ఆశాలు పాల్గొన్నారు.



## పూర్తి అటెండెన్స్ ఉన్న విద్యార్థులకు బహుమతులు అందించిన ఎంఈఓ

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, ఫిబ్రవరి నెల కు సంబంధించి 100% అటెండెన్స్ మరియు చదువులో ప్రోత్సహించాలని మంచి ఉద్దేశంతో విద్యార్థులకు ప్రతినెల బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి నెలకు సంబంధించి మొత్తం 55మంది విద్యార్థులకు బహుమతులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఈ బహుమతులు నెలకు నెలకు పెరుగుతూనే ఉన్నాయని, విద్యార్థులు కూడా ఈ బహుమతులు అందుకోవాలని మంచి ఉద్దేశంతో నూటికి నూరు శాతం పాఠశాల రావడానికి ప్రయత్నిస్తున్నారని ఈ నెలలో పదవ తరగతి విద్యార్థులు ఎక్కువగా బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ బహుమతులు విద్యార్థులకు రావడానికి సహాయ సహకారాలు అందించన వనిత టీచర్ కు మరియు మల్లారెడ్డికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్ రుద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

### వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు రుచికరమైన, నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారమే భోజనం అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో ఎలాంటి తేడాలు ఉన్నా చర్యలు తప్పవని భోజన ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గ్రాండ్ టెస్ట్ ను పరిశీలించారు. విద్యార్థులు సక్రమంగా చదువుకుని మనోధైర్యంతో పరీక్షలు రాసి ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని మండల విద్యాశాఖ అధికారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ వేణుగోపాల్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగ బంగారంతో జీరో వ్యాపారం..?

▸▸ మొదటి పేజీ తరువాయి

విక్రయించారని కర్ణాటక పోలీసులకు దొంగలతో రాబడిన సమాచారం మేరకు పట్టుబడిన దొంగలతో వచ్చి బంగారు దుకాణాల్లో దొంగలు భారీగా విక్రయించిన బంగారాన్ని స్వాధీనం చేసుకొని వెళుతున్నారు.

ఈ నేపథ్యంలో బంగారు దుకాణాల వ్యాపారులు కర్ణాటక పోలీసులు వస్తే చాలు కొంతమంది బంగారు వ్యాపారులు హుటా హుట్టిన షాపులకు తాళాలు వేసుకొని పరుగులు తీస్తారని తెలుస్తుంది. అయితే కర్ణాటకలో దొంగలు దొంగలించిన బంగారు ఆభరణాలు అలాగే దేవాలయాల్లో దొంగలించిన విగ్రహాలను హిందూపురంలో బంగారు దుకాణాల వ్యాపారస్తులు దొంగలు వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆభరణాలను కరిగించి కొత్త కొత్త డిజైన్లతో బంగారు ఆభరణాలు తయారు చేయించి విక్రయిస్తూ కొనుగోలుదారులకు ఎలాంటి బిల్లు ఇవ్వకుండా జీరో వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ తతంగం అంతా సంబంధించిన శాఖ అధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కావున హిందూపురం బంగారు దుకాణాల్లో బంగారం కొనుగోలు చేయాలంటే స్థానిక కొనుగోలుదారులు భయపడుతున్నారు. ఇక్కడ




స్థానిక కొనుగోలుదారులు పక్క నియోజకవర్గమైన మడకశిర పట్టణం లోని బంగారు షాపులలో హిందూపురం చుట్టుపక్క గ్రామాల వారు అక్కడ కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఇటీవల పోలీసులకు కర్ణాటక ప్రాంతంలో పలు పట్టణాల్లో పట్టుబడిన దొంగల ద్వారా రా బడిన సమాచారం మేరకు హిందూపురం బంగారు షాపులపై మెరుపు దాడులు నిర్వహించి కొన్ని బంగారు దుకాణాల యాజమానుల వద్ద నుండి భారీగా దొంగ బంగారాన్ని రికవరీ చేసినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఇక్కడ బంగారు వ్యాపారస్తులు అందరూ కలిసికట్టుగా ఉంటూ దొంగ బంగారానికి ప్రోత్సహిస్తున్నారు. దీనికి నిదర్శనం కర్ణాటక పోలీసులు దొంగ బంగారు రికవరీ చేయడానికి దొంగలతో పక్కా సమాచారం తీసుకుని బంగారు దుకాణాలపై సోదాలు చేస్తే వెంటనే బంగారు దుకాణాల అసోసియేషన్ రంగంలోకి దిగి పంచాయతీ చేసి గుట్టు చప్పుడు కాకుండా వ్యవహరిస్తున్నారని కర్ణాటక పోలీసుల ద్వారా విశ్వసనీయ సమాచారం.

## హావలిగి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వచ్చే ఏడాది ఖరీఫ్‌లో భాగంగా కంపెనీలు, ఆర్గనైజర్లతో రైతులకు సీడ్ ఇప్పించి, పంట పండిన తరువాత తిరిగివారే విత్తనాలు కొనే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు పద్మజ, మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్యను కోరారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పశుగ్రాస విత్తన జొన్న పండించిన రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిఓ పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ పద్మజ మాట్లాడుతూ దళారీ వ్యవస్థను నమ్మి ఎక్కడబడితే అక్కడ విత్తనాలు కొనుగోలు చేయొద్దని రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీడ్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతు సంఘం నాయకులు కోరారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహ, ఓబులేసు, మడకశిర, మండల విస్తరణ అధికారి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్

### రూ. 58,070 స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇగుడూరు గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డ దొంగను మంగళవారం తాడిపత్రి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాలు మేరకు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో రాజు కుళ్లాయప్ప అనే వ్యక్తి ఇంటి తాళం పగలగొట్టి రూ. 75 వేల రూపాయలు దోచుకెళ్ళినట్లు తెలిపారు. దొంగ ఆచూకీ గాలింపు చర్యలు నేపథ్యంలో చుక్కలూరు క్రాస్ వద్ద దొంగను పట్టుకున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. అతని వద్ద నుండి రూ.58,070 రూపాయలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## అప్పుడే పుట్టిన పసికందును కాలువలో పడేసిన ఆ కర్కశులు ఎవరో...?



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల శ్రీ రంగరాయల చెరువు కట్ట సమీపంలోని చిన్న కాలువ తూము వద్ద అప్పుడే పుట్టిన పసికందును గుర్తు తెలియని వ్యక్తులు పడవేశారు. చిన్న కాలువ తూములో కొందరు వ్యక్తులు చేపలు పట్టడానికి తమ వలలను వేయడంతో పసికందు ముద్దలా శరీరం బయటకు రావడంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముక్కు పచ్చలారని పసికందును ఇలా కర్కశకంగా పడవేయడంతో మండల వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మత దూషణ చేసిన పాఠశాలపై చర్యలు చేపట్టండి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ భారతి తమ పాఠశాల విద్యార్థి పై మత దూషణ ఆడిందని వీరిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ పని కుమార్ ఎస్సై నాగు మధుకు కనేకల్ ముస్లిం సోదరులు వినతి పత్రం సమర్పించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న సోహెల్ కరస్పాండెంట్ ని అడిగి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చినప్పుడు ఎందుకు లేటుగా వచ్చావని ఆ బాలుడిని దుర్భాషలాడిందని, నమాజ్ చేసుకోవాలని దూషించిందని ముస్లిం పెద్దలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వైభవంగా వీట్రస్ట్ అధినేత విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలో సేవే మార్గం సేవే లక్ష్యంగా వీట్రస్ట్ స్థాపించి ఎన్నో విలువైన సేవలను అందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందిన విజయ్ జన్మదిన వేడుకలు స్థానిక వినాయక సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. అనేకమంది అభిమానులు మిత్రులు వినాయక కూడలి వద్ద టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నా ప్రాణం ఉన్నంతవరకు వీట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఆనంద్, బాలకృష్ణ అభిమాన సంఘం గుమ్మగట్ట అధ్యక్షులు గోడ్లయ్య, ఎర్రి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్రేష్, తదితర విద్యార్థి సంఘం నాయకులు, అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్ పుట్టినరోజు వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని స్థానిక బిటి పక్కీరప్ప భవన్ నందు హమాలి యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పనిచేస్తున్నటువంటి బి మహేష్ జన్మదిన వేడుకలను మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, సిపిఐ నాయకులు ఉమర్ భాష, వెంకట్ నాయక్, ప్రసాద్, గడ్డం భాష, నరసయ్య, హమాలి యూనియన్ నాయకులు, ఆర్టీసీ హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

### పండుగ వాతావరణంలో

# జనసేన ఆవిర్భావ సభ

**పదేళ్ల కష్టానికి ఫలితం ప్రతిబింబించేలా నిర్వహణ...**

**అనంత ఊరు వాడ నుంచి జనసంద్రంగా తరలివెళ్తాం**

**పిఠాపురం సభకు రావాలనుకున్న ప్రతి ఒక్కరికి వాహనాలు ఏర్పాటు చేస్తాం...**

**జనసేన ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సభలో అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ పిలుపు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దాదాపు దశాబ్ద కాలం ఎన్నో కష్టాలు.. నష్టాలు.. అవమానాలను అధిగమించి కూటమి ప్రభుత్వాన్ని స్థాపించాం. అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న తొలి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను పిఠాపురం వేదికగా పండగ వాతావరణం లో నిర్వహించాలని తమ అధినేత జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పించారు. ఆయన పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ ముందుకెళ్లాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త టిసి వరుణ్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం యాదవ కళ్యాణ మండపంలో ఆవిర్భావ దినోత్సవ సన్నహాకా సమావేశాన్ని నిర్వహించారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా నగర పట్టణ కమిటీల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు హాజరయ్యారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ... పదేళ్ల కష్టానికి ఫలితం ప్రతిబింబించేలా ఈ ఆవిర్భావ సభను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నాం. అనంత ఊరువాడ నుంచి జనసంద్రంగా తరలి వెళ్లేందుకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికి వాహన సదుపాయం కల్పిస్తామన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గాల ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అన్నివేళలా తాను అందుబాటులో ఉంటానని... పిఠాపురం సభ విజయవంతం చేసి అధినేత పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇద్దామని టీసీ వరుణ్ పిలుపునివ్వడంతో సభ ప్రాంగణం జై జనసేన నినాదాలతో మార్మోగింది. నాయకులు శ్రేణులు ఆవిర్భావ సభకు తరలి వెళ్లేందుకు ఎంతో ఆసక్తిగా కనిపించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల కమిటీ సభ్యులు భవాని రవికుమార్, సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్స్ మణికంత, గౌతమ్, బాల్యం రాజేష్, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, రాపా ధనంజయ్, చొప్ప చంద్ర, జిల్లా సహా కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు కుమర మురళి, విశ్వనాథ్, లాల్ స్వామి, సంపత్, నగర సహాయ కార్యదర్శిలు నెట్టికంటి హరీష్, ఆకుల అశోక్, వీర మహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, శరణ్య, మంజుల, మరియు మండలాల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.


**కదిరి పురపాలక సంఘం**

**"ఇ" ప్రొక్యూర్ మెంట్**

**TENDER NOTICE**

**No.1424 to 1443/KDR/General Funds/EI,Dt. 04-03-2025**

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

| పనితీరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| General Funds | 20 నెం. | రూ.74.67 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 05-03-2025 ఉ॥11:00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూల్ డౌన్ లోడింగ్ చివరి తేది : 19-03-2025 సా॥ 05:00గం॥లకు

బిడ్ తెరిచే తేది : 19-03-2025 సా॥ 5:30 గం॥లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా : కమీషనర్, కదిరి పురపాలక సంఘం,

ఫోన్ నెం: 98499 08160

**Note:** Any addendum / Corrigendum / Bid Clarifications / Time etension shall be issued on the website only. No separate press notification hall be issued.

కమీషనర్,
కదిరి పురపాలక సంఘం.

# అరుణిమపై విచారణ షురూ!



**అనంతపురం మేజర్ న్యూస్:**

అనంతపురం విద్యుత్ సర్కిల్లో ఏ నలుగురు కూడా ఆమె గురించి మంచిగా చెప్పిన దాఖలాలు లేవు. విద్యుత్ శాఖలో ఉన్న యూనియన్ లన్నింటితోను ఆమెకు సున్నమే. కిందిస్థాయి అధికార సిబ్బంది అంటే ఆమెకు ఉన్నంత చులకన భావన అంతా ఇంతా కాదు. ఎన్ని వ్యవహా రాలు ఆమె మెడకు చుట్టుకు న్నా కొందరు విద్యుత్ శాఖ అధికారులను ఆమె బాహాటం గానే మేనేజ్ చేసుకోవడం ద్వారా గతంలో చర్యల నుంచి బయటపడింది. ఆమె బంధు వుగా చెప్పుకొనే సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీ విచారణ చేసిన క్రమంలో అనేక మంది ఉద్యోగ సిబ్బం ది ఆమె గురించి కుండలు బద్దలు కొట్టినట్టు నెగిటివ్ రిపోర్ట్ ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికీ ఆ రిపోర్ట్‌ను తొక్కిపెట్టే ఉంచారు. ఎందుకు ఆ రిపోర్ట్‌ను బయటికి రాకుండా అరుణిమని కాపాడుతు న్నారు వారికే తెలియాలి. గతంలో మాదిరే ఇప్పుడు కూడా మరోసారి ఆమెపై విచారణ చేసేందుకు రంగం సిద్ధమైంది.




అరుణిమ సంతకం పెట్టని హాజరు రిజిస్టర్

### అతి అన్నివేళలా మంచిది కాదని చర్యలు తీసుకుంటారా..?

వేధింపుల అధికారిణిగా పేరు తెచ్చుకున్న అరుణిమని ఎంతకాలమని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెనకేసుకొస్తారు. ఆమె కింద స్థాయి అధికార సిబ్బంది పట్ల వ్యవహరించిన తీరు ఏ మాత్రం సబబు కాదని, ఆ విధమైన వ్యవహారం మంచిది కాదని మౌఖికంగా కూడా మందలించినట్లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు **"నేటి దినపత్రిక సూర్య"** ప్రతినిధులకు చెప్పారు. అయినప్పటికీ ఆమె తీరులో మార్పు రావడంలేదని ఆమె చేష్టల ద్వారా ఎప్పటికప్పుడు నిరూపించుకొంటోంది. గతంలో మాదిరే విచారణను తొక్కి పెడతారా.. లేక అతి అన్నివేళలా మంచిది కాదని చర్యలకు ఉపక్రమిస్తారా..?

### హాజరు రిజిస్టర్‌లో సంతకం కూడా పెట్టని లెక్కలేని తనం..

ప్రభుత్వ కొలువు నిర్వహించే సగటు అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు ఎవరైనా సరే హాజరు రిజిస్టర్‌లో సంతకం పెట్టాల్సిందే. అయితే ఏ శాఖలో ఏ అధికారి కూడా వ్యవహరించనంత దురుసుగా ఆ మాటకొస్తే పై అధికారులు అంటే ఏమాత్రం లెక్కలేనితనంతో అరుణిమ ఫిబ్రవరి మాసంలో 19 రోజులపాటు హాజరు రిజిస్టర్లో సంతకమే పెట్ట లేదంటే ఏమనుకోవాలి. ఇక బయోమెట్రిక్ పనిచేయకుండా చేసిన వ్యవహారం సరే సరి.

### విజిలెన్స్ విచారణలో ఆధారాలను పరిగణలోకి తీసుకుంటారా..? విద్యుత్ శాఖ అధికారుల పారదర్శక విచారణకు ఇదో సవాల్..!!

మార్చి ఒకటవ తేదీన శనివారం విజిలెన్స్ ఎస్ఐ రాజేశ్వరి విద్యుత్ శాఖ అధికారని అరుణిమని విచారణ చేసినట్లు తెలిసింది. ఇంకా పూర్తిస్థాయిలో విచారణ చేయాల్సి ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికార వర్గాల ద్వారా సమాచారం. అయితే.. విచారణలో భాగంగా అరుణి మాపై వస్తున్న బలమైన ఆరోపణలను, ఆధారాలను విజిలెన్స్ అధికారులు పరిగణలోకి తీసుకుంటారా..? లేబర్ చట్టానికి తూట్లు పొడిచిన 12 ఉత్తర్వులు, బయోమెట్రిక్ పనిచేయకుండా చేసిన వ్యవహారం, హాజరు రిజిస్టర్లో సంతకం పెట్టని వైనం, అధికార సిబ్బందికి వేధింపులు, విధులు ఎగ్గొట్టి చీరల అమ్మకాలు వీటన్నిటికీ ఆధారాలు తోటి అధికారులు సిబ్బందిని విచారిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి అనడంలో సందేహమే లేదు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పారదర్శకతకు అరుణిమ విచారణ ఓ సవాల్‌గా మారింది. ఆమె విషయంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తే ఇక తమలాంటి వారు కూడా ఏమి చేసినా ఎన్ని ఆధారాలు ఉన్నా.. ఏమి కాదు అన్న బరితెగింపు అధికారులకు అలవాటైపోయిన ఆశ్చర్యం లేదు.




గతంలో మాదిరే తొక్కి పెడతారా..?

అతి అన్నివేళలా మంచిది కాదని చర్యలకు ఉపక్రమిస్తారా..?

హాజరు రిజిస్టర్‌లో సంతకం కూడా పెట్టని లెక్కలేని తనానికి మెమోతో సరిపెడతారా..?

విజిలెన్స్ విచారణలో ఆధారాలను పరిగణలోకి తీసుకుంటారా..?

విద్యుత్ శాఖ అధికారుల పారదర్శక విచారణకు ఇదో సవాల్..!!



లేబర్ చట్టానికి తూట్లు పొడుస్తూ 12 గంటల ఉత్తర్వులు.. కిందిస్థాయి అధికార సిబ్బందికి వేధింపులు.. విధులు ఎగ్గొట్టి చీరల అమ్మకాలు.. బయోమెట్రిక్ పనిచేయకుండా చేసిన వ్యవహారం.. కార్యాలయ వ్యవహారాల్లో భర్త జోక్యం.. హాజరు రిజిస్టర్‌లో కనీసం సంతకం కూడా పెట్టని లెక్కలేని తనం.. ఇలా ఒక్కటేమిటి.. అనేకమనేకం అరుణిమ విధి నిర్వహణ అనుభవంలో భాగమే. ఆమె ఎక్కడ పని చేసిన వివాదాస్పదమే.


APSPDCL

O/o The Asst. Accounts Officer
ERO / Rurals /West,
Anantapuram

Lr. No. AAO ERO/R/W/ATP/JAO-II/ D. No.: 875 /23 Dt: 21-8-2023.

Sub:- APSPDCL -ERO/R/West/Anantapuramu -Accounts Services Time maintenance from 8 AM TO 8 PM Orders- Regarding.

Ref:- Minutes of review meeting by the S.E/Oeration/Anantapuramu DT. 16.8.2023.

-:oOo:-

With reference to the minutes during the review meeting by the SE/Opearation/Anantapuramu on 16.8.2023 it is pointed out that certain revenue cashiers are not attending collection work in a proper time and they leave their station at early hours. Hence all the revenue cashiers are instructed that morning and evening GPS Pic compulsory post in ERO Groups 8 am to 8pm For achieving 100% collection above 5000/- and 2 months un paid and F class and D.C.List also pursueation. If any deviation matter will be view seriously.

The surprise Inspection will be conducted by the AAO/ERO/WEST/ Anantapuramu and JAO s of ERO/WEST/Anantapuramu and the report will be submitted to the higher authorities.

ASST. ACCOUNTS OFFICER
ERO, WEST, APSPDCL
ANANTAPURAMU.

Copy submitted to;

The Executive Engineer/O/Anantapuramu for favour of information please.
The Senior Accounts Officer /O/ Anantapuram for favour of information please.
The Dy. Executive Engineer/O/R/W/Anantapuram for favour of information please.

కాపీ టు....
1) [illegible]

12 గంటలపాటు పనిచేయాలని అధికారికంగా ఇచ్చిన ఉత్తర్వులు









## ఎక్సైజ్ నో ఎక్సర్‌సైజ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎక్కడికక్కడ స్టేషన్ల పరిధిలో వైన్ షాపుల నిర్వహణకు సంబంధించిన టెండర్‌ల మొదలు మద్యం, కల్లు తదితర వాటిపై నిత్య పర్యవేక్షణ ఉండడంతోపాటు అనువుగాని చోట అక్రమ అమ్మకాలు, ఇతర రాష్ట్రాల మధ్య నిషేధం, బెల్టుషాపులపై కొరడా, ప్రజల ప్రాణాలను హరించే కల్తీ నాటుసారాపై కన్నెర్ర చేయాల్సిన ఆ శాఖ అధికారులు ప్రస్తుతం అన్ని గమనిస్తూనే అధికారంలోని పాలకుల సాకు చూపుతూ ఆశించిన స్థాయిలో చర్యలు లేకుండా మౌన ముద్ర వేయడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### మచ్చుకు కొని వివరాలను పరిశీలిస్తే ..

హద్దులు దాటిన వైన్ షాపుల నిర్వహణ పర్మిట్ రూము లతో బార్లలో ఇందు లేదు అందు కలదని కాదు అనం తపురం జిల్లాలో స్టేషన్ల పరిధిలో ఎందెందు వెతికినా ప్రతి వైన్ షాపు ఒక పర్మిట్ రూమును అనధికారికంగా అచ్చోటనే నిర్వహిస్తూ బార్లను తలదన్నేలా జిల్లాలోని అన్ని వర్గాలను ఇబ్బందుల్లో పడేసేలా తయారవుతు న్నాయి. అందుకు సంబంధించిన ఆధార చిత్రాలను సైతం **"మేజర్ న్యూస్"** ఈ కథనంలో అందరికీ అర్థమయ్యేలా పొందుపరుస్తుంది. వైన్ షాపులు ఏర్పాటు చేసుకుంటున్న ఈ అనధికారిక పర్మిట్ రూముల కారణంగా ఎంతో ఖర్చుపెట్టి నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లు వ్యాపారం ఢీల తో ఎత్తిపోతున్నాయి. ఇది ఒక్కటే కాదు పలుచోట్ల ప్రధాన రహదారుల్లో రోడ్డును ఆక్రమిస్తూ వాహనాలు నిలుపుదల చేసి అక్కడే మందు సేవిస్తున్నారు. దీనివల్ల వాహనదారులకు పలుచోట్ల తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆ ఎక్సైజ్ శాఖలోని లోగుట్టు చాలానే ఉందని తెలుస్తోంది.

### అటకెక్కిన తనిఖీలు.. కల్లులో ఆ ద్రావణం కల్తీపై అనుమానాలు?

కల్లు ఎంతో మంది ఇష్టంగా తీసుకునే ద్రావణం. ఒక అనంతపురం అర్బన్ పరిధిలోనే అధికారికంగా రమారమి 13 కల్లు దుకాణాలు ఉన్నట్లు సమాచారం. ఇవి కాక మరికొన్ని అనధికారికంగా అక్కడక్కడ నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. అయితే ఆ దుకాణాల్లో ఎలాంటి కిక్కు ఇవ్వకుండా నికార్సైన కల్లు అమ్మకాలు జరగాల్సి ఉండగా కొందరు డైజో, ఆల్ఫా కిక్ ఎక్కించే విష ద్రవాన్ని అందులో కలుపుతూ కల్లు ప్రేమికుల ప్రాణులతో చెలగాటమాడుతున్నారని తెలిసింది. అయితే ఈ కల్లు దుకాణాలపై ఏనాడు కూడా ఆ శాఖ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు చేసిన సందర్భాలు కూడా కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఒక అనంతపురం జిల్లా నుండి ఎక్సైజ్ శాఖలో జిల్లా ఎక్సైజ్ అధికారి మొదలు దాదాపు 200 మంది వరకు సిబ్బంది ఆ శాఖలో పనిచేస్తున్నారని తెలిసింది. ఈ లెక్కన ఇంత మంది సిబ్బంది ప్రతిరోజు ఏ పని చేస్తున్నారు అన్నది మాత్రం ప్రభుత్వానికే తెలియాల్సి ఉంది. ఆ వివరాలు అన్నింటిని 'మేజర్ న్యూస్' మరో కథనంలో ఏ ఏ అధికారికి ఏఏ స్థాయిలో నెలసరి వాటాలు అందుతు న్నాయి, అత్యధికంగా ఈ శాఖను అడ్డం పెట్టుకొని ఆస్తులు సంపాదించిన అధికారులు ఎవరు,? వారి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయన్న వివరాలను అందరికీ అర్థమయ్యేలా 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది .



## మునిసిపల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి జలగలు

▸▸ మొదటి పేజీ తరువాయి




ఇక్కడ నిర్మిస్తున్న అనేక భవనాలకు సరైన అనుమతులు లేవని తేలుస్తోంది మరికొన్ని భవనాలకు అనుమతులకు మించి భవన నిర్మాణాలు కొనసాగుతున్న ఆధికారులు ధన దహంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాట్లు ఆరోపణలు. అక్రమ కట్టడాలను ఆధికారులను సమాచారం ఆడిగితే నోటీసులు పంపినాము అని చేప్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ లో ఆ ఇద్దరిదే హవా

మునిసిపల్ టౌన్ ప్రణాళిక విభాగం లో ఆ ఇద్దరిదే హవా ప్రభుత్వం మారినా వారి తీరు మారలేదు. ఇద్దరూ పక్కా ప్లానింగ్ ప్రకారం అవినీతికి పాల్పడుతున్నారు. వారే భవనం రేటు నిర్ణయిస్తారు. ముడుపులు అందుకుని ప్లానింగ్ అమోదం తేలుపుతారు. అక్రమ నిర్మాణావారులకు చట్టంలోని లోసుగులను తేలియజేస్తు వరితో బారీ దోచుకుంటున్నారు. అంతేకాకుండా అక్రమ కట్టడాల గురించి సమాచారం వేల్లిన వారి ఇద్దరూ వారు బేరసారాలు. మాట్లాడి వసూళ్లుకు పాల్పడుతున్నారు. వచ్చిన ఆదాయంలో పై ఆధికారులకు కూడ వాటాలు అందుతున్నట్లు ఆరోపణలు. గత వైసీపీ పాలనలో అయన అవనీతి ముడుపూలు ఆరుకాయలు ఉన్నట్లు సాగింది. కూటమి ప్రభుత్వం ఆధికారం వచ్చిన కూడ అయన హవా తగ్గలేదు. దీంతో సామాన్యులు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది.



### నీరుగారుతోన్న నిబంధనలు

మునిసిపల్ చట్ట వ్యతిరేకమైన అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం, నిబంధనలు అతిక్రమిసై నోటీసులు జారీ చేసి నేల మట్టం చేస్తాం అని కబుర్లు చేప్తున్న టౌన్ ప్రణాలిక ఆధికారులు మాటలు మాత్రమే చేతల వరకు రావడం లేదు. మూటలు అందితే చాలు అక్రమమైన సక్రమమై పోతున్నాయి. ఏవరైన ఫిర్యాదు చేసై నోటీసులు పంపించాం అనే సమాధానం తప్ప ఇప్పటి వరకు అక్రమ కట్టడాల వాటిపై చర్యలు తీసుకున్నాట్లు ఎక్కడ లేదు ఇప్పటికైన పై జిల్లా ఆధికారులు స్పదించి అక్రమ కట్టడాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పన్నుల వసూళ్లు, సర్వేలు వందశాతం పూర్తి చేయాలి

### – డియల్‌పీఓ విజయ్‌కుమార్ రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత రూరల్ మండలంలో ఇంటీ పన్నులు, పంచాయితీలో సర్వే వంద శాతం పూర్తి చేయాలని డియల్‌పీఓ విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ లోని సచివాలయం 1 ను డిఎల్ పి ఓ విజయ్ కుమార్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ వెబ్సైట్లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, గ్రామ పంచాయితీ ప్రొఫైల్ కు సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటీ పన్నులు, పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కక్కలపల్లి పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శి యుహిదయతూల్లా ,సచివాలయం కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### – ఎంపీడీవో, ఈఓఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రూరల్ మండల అభివృద్ధి అధికారి దివాకర్, రూరల్ మండల ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా తెలిపారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలోగల పలు కాలనీలో గల సమస్యల పరిష్కారం కోసం వారు పంచాయతీలో ప్రర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ సమస్యల పైన ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు కాలనీ ప్రజలకు తెలియజేశారు.

## మడకశిరలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..



మడకశిర మేజర్ న్యూస్:పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను విజయవంతం చేయవలసిందిగా తెలియజేస్తూ మడకశిర పట్టణం లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులు , జన సేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను మంగళవారం రోజు ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మడకశిర జనసేన పార్టీ సమన్వయకర్త జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్,కృష్ణ,పట్టణ అధ్యక్షులు,యశ్వంత్, గుడిబండ మండల అధ్యక్షులు,మంజునాథ్, అగళి మండల అధ్యక్షులు భాను ప్రకాష్,మడకశిర పట్టణ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్,సురేంద్ర,మహేష్, హర్షద్,రొళ్ల మండల ఉపాధ్యక్షులు,గోపి,మడకశిర మండల ఉపాధ్యక్షులు కళ్యాణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, బాలాజీ,కొంకళ్ళ,మారుతి, అగళి,హరీష్,రాధాకృష్ణ, దివాకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

### – పీజీ ఫలితాల్లో సత్తా చాటిన అనంత మెడికల్ విద్యార్థులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. పోస్ట్ గద్యుయేషన్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తాను చాటుకున్నారు. ఆయా విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ప్రత్యేకంగా అభినందించారు. గత ఏడాది లాగా ఈ ఏడాది కూడా ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాలలోను అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. అనంత ప్రభుత్వ మెడికల్ కళాశాల అన్ని రంగాలలోనూ అత్యుత్తమంగా ఉత్తమ ఫలితాలను సాధించిందని ఆయన తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులు సాధిస్తున్న విజయాలతో తమ కళాశాల ఔన్నత్యం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించి మరిన్ని విజయాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కియా ఇండియా డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలు ప్రారంభం

### – రెండు డెక్‌లలో ఎస్‌యూవీలతో భారతదేశం మొట్టమొదటి సరుకు రవాణా రైలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ప్రముఖ మాస్–ప్రీమియం ఆటో తయారీదారు అయిన కియా ఇండియా, ఇటీవల పెనుకొండ రైల్వే స్టేషన్ నుండి ఎస్‌యూవీలను రవాణా చేయడానికి భారతదేశపు మొట్టమొదటి డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలును ప్రారంభించింది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్, కియా ఇండియా మిస్టర్ హర్దీప్ సింగ్ బ్రార్ మాట్లాడుతూ ఎస్‌యూవీల కోసం భారతదేశం యొక్క మొట్టమొదటి డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలును ప్రారంభించడం దేశ రవాణా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంతో ఇది మా వినియోగదారులకు వేగంగా ఎస్‌యూవీలను అందించడానికి అనుమతిస్తుంది. డబుల్ డెక్కర్ రైలు 264 కార్ల వరకు రవాణా చేయగలదు.

కియా ఇండియా గురించి అనంతపూర్ జిల్లాలో ఆగస్టు 2019 లో భారీ ఉత్పత్తిని ప్రారంభించింది. కియా ఇండియా, ఇండియన్ మార్కెట్ కోసం ఏడు వాహనాలను ప్రారంభించింది – సెల్టోస్, సిరోస్, సోనెట్, కారెన్స్, కార్నివాల్, ఇవి6 మరియు ఇవి9. కియా ఇండియా తన అనంతపూర్ ప్లాంట్ నుండి దాదాపు 1.6 మిలియన్ల వాహన పంపకాలను పూర్తి చేసింది, వీటిలో 1.2 మిలియన్లకు పైగా దేశీయ అమ్మకాలు 3.67 లక్షలకు పైగా ఎగుమతులు ఉన్నాయి. భారతీయ రహదారులపై 4.5 లక్షలకు పైగా కనెక్టెడ్ కార్స్, ఇది దేశంలో అనుసంధానించబడిన కార్ల నాయకులలో ఒకటి. ఈ బ్రాండ్ 300 నగరాల్లో 700 టచ్‌పాయింట్ల విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు దేశవ్యాప్తంగా దాని పాదముద్రలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.

# నకిలీ దొంగ నోట్ల ముఠా అరెస్ట్

### – 8 మందిని అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు – పరారీలో ఇద్దరు సూత్రధారులు

### – వివరాలు వెల్లడించిన అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసరావు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, :** నకిలీ దొంగ నోట్ల ముఠాను అరెస్టు చేసినట్లు అనంతపురం టౌన్ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం అనంతపురం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ ఐ శ్రీనివాస్ లతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కలి దొంగ నోట్ల ముఠాను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం పదిమంది సభ్యులు ఉండగా వారిలో 8 మందిని అరెస్టు చేశామని తెలిపారు. అరెస్టు చేసిన వారిలో దూదేకుల ఖాసిం, బోయ పవన్ కుమార్, పడిగల సుకుమార్, బొమ్మినేని అశోక్ చౌదరి, మురళీమోహన్ రెడ్డి, సాకే రామాంజనేయులు, దేవరకొండ రవీంద్ర, ఎలమకూరి రామాంజనేయులు లను అరెస్టు చేశామని తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి కృష్ణారెడ్డి సత్యనారాయణ పరారీలో ఉన్నారని తెలిపారు. వారిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలియజేశారు. వీరు నగరంలో నకిలీ కరెన్సీ చలామణి చేసేందుకు కుట్ర చేశారన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ప్రింటర్, ప్రింటింగ్ పేపర్, లాప్టాప్ లతోపాటు ప్రింటింగ్ సామాగ్రిని వినియోగించి నకిలీ 500 నోట్లను ముద్రించేందుకు పన్నాగం పన్నారని తెలిపారు. ఇందులో భాగంగా వారు 98 నోట్లను చలామణి చేసేందుకు పథకం రచించుకున్నారని తెలిపారు. వారి పథకాన్ని అత్యంత చాకచక్యంగా వన్ టౌన్ పోలీసులు కుట్రలో సూత్రధారులైన వారిని చాకచక్యంగా పట్టుకొని వారి ద్వారా మిగతా సభ్యులను కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన తెలియజేశారు.

## నంది ఫామ్ హౌస్‌కు నోటీసులు జారీ



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలం లోని చోళ సముద్రం గ్రామపొలం లో నిర్మించిన నింబస్ ఆగ్రో ఫాం నిర్మించిన యజమానికి నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. చోళ సముద్రం పొలం సర్వే నెంబర్ 333–9 గల వ్యవసాయ భూమిని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారని, నిభందనలకు విరుద్ధంగా క్రయవిక్రయాలు చేసాడని, వ్యవసాయేతర చట్టం కింద నోటీసులు జారీ చేసామని ఆమె పేర్కొన్నారు. సర్వేనెంబర్ 333–9లో మొత్తం 14 ఎకరాల భూమిని కొనుగోలు చేసారని, అయితే ఇందులో 51 సెంట్లలో ఎటువంటి ప్రభుత్వ అనుమ తులు లేకుండా. కన్వర్షన్ కూడా చేసుకోకుండా క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, పార్టి హాల్, పార్కింగ్ ప్లేస్, బెడ్ రూమ్సులను నిర్మించుకున్నారని నోటీసులో పేర్కొన్నారు. అంతేకాకుండా మిగిలన భూమిలో కూడా ఎటువంటి కన్వర్షన్ లేకుండా రోడ్లు, ప్రహరి గోడలు, లైటింగ్స్ ఏర్పాటు చేసుకున్నారని తహసిల్దార్ పేర్కొన్నారు.

## పి.సడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో యోగా, ఫుడ్ ఫెస్టివల్

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని పి. సడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా సీడీపీవో శాంతి ఆధ్వర్యంలో మంగళవారం యోగ, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిత అంగన్వాడీలు యోగాసనాలు వేశారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ఈ కార్య క్రమంలో వివిధ రకాల పౌష్టికాహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ నాయకులు అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ చిన్నారులను క్రమశిక్షణతో పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్డీఏ ప్రభుత్వంలో నేతన్నలకు బతుకుపై భరోసా

**- రాష్ట్ర బీసీ మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం చేనేతలకు మోసం చేసిందని మంగళవారం శాసనమండలిలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు పైవిధంగా మంత్రి సవితమ్మ స్పందిస్తూ రాష్ట్రంలో చేనేతన్న బతుకులకు భరోసాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఏ డబ్ల్యు ఎస్ సంక్షేమ శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె వెల్లడిస్తూ చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.3 వేల నుంచి రూ.4 వేల పెంచామని, 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నాం. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కు సహకారం మందిస్తున్నాం. ఇందుకోసం ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నాం. మగ్గం మీద పనిచేసే చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ నేత నేతన్నలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇవ్వబోతున్నాం . రూ.5 కోట్లతో త్రిఫ్ట్ పథకం అమలు చేశాం. 7,120మంది లబ్ధిపొందారు. 2014-19 మధ్య 54 క్లస్టర్లు ఏర్పాటు చేశాం. ఎన్టీయే ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేశాం. వాటిని రూ. 10.44 కోట్లతో అభివృద్ధి చేసి 2,020 మందికి అవకాశం కల్పించాం. ఎన్ హెచ్ డి సి ద్వారా నేతన్న ఆర్థిక భరోసా లభించేలా సబ్సిడీలు అందజేశాం. 8 నెలల కాలంలో ఆప్కో ద్వారా అమ్మకాలను 22 శాతం పెంచాం రాష్ట్రంలో ఆప్కో షోరూమ్ ల సంఖ్య కూడా పెంచాం. సొసైటీల ద్వారా చేనేత వస్త్రాలు సేకరిస్తున్నాం. చేనేతలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం. 2014-19 మధ్య నేతన్నలకు అన్ని విధాలా ఆదుకున్నాం. నా నేతన్నలంటూ చేనేతలను గత ప్రభుత్వం ద్రోహం చేసింది. యూనిటీ మాల్ నిర్మాణానికి బడ్జెట్ లో రూ.66 కోట్లు కేటాయించాం. ఎన్ సి డి సి పథకం కింద 38.40 కోట్లు రుణ సాయం అందజేస్తున్నాం. ఉచిత విద్యుత్ సబ్సిడీ కింద రూ.250 కోట్లు అందజేస్తున్నాం. గత ప్రభుత్వం కేవలం నేతన్న పథకం మాత్రమే అమలు చేసింది. 97 వేల మందికి నేతన్న పథకం ఇస్తామని చెప్పి 77 వేల మందికి మాత్రమే సరిపెట్టారు. సీఎం చంద్రబాబు పాలనలో నేతన్నలకు బతుకుపై ధైర్యం పెరుగుతోందని ఉద్ఘాటించారు.

# రాప్తాడు నియోజకవర్గం సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**-38చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి..**
**-సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలోని సాగు, త్రాగునీరు, రైతుల సమస్యల్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత.. మంగళవారం ముఖ్యమంత్రిని కలిశారు. నియోజకవర్గంలో ప్రధానంగా హంద్రీనీవా ద్వారా నీరందించే అంశం గురించి చర్చించారు. హంద్రీనీవా 2వదశలో కాల్వకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ పనులు చేస్తే రాప్తాడు నియోజకవర్గంలో 38చెరువులకు నీరందే అవకాశం లేదని, భూగర్భజలాలు తగ్గే ప్రమాదం ఉందని వివరించారు. రాప్తాడులో 70వేల ఎకరాలకు పైగా హంద్రీనీవా పరిధిలో ఆయకట్టు ఉందన్నారు. ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూటరి సిస్టమ్ లేనందున తాత్కాలికంగా హంద్రీ నీవా నీటిని కాలువ ద్వారా చెరువులకు సరఫరా చేస్తున్నారు. మరోవైపు జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇచ్చే అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యూపీపీ కాలువకు సంబంధించి భూసేకరణకు మొత్తం రూ.50.00 కోట్లకు గాను రూ.4.86 కోట్లు గతంలో చెల్లించారన్నారు. ప్రస్తుతం రూ.14.50 కోట్లకు సీఎఫ్ఎంఎస్ ద్వారా భూసేకరణ చెల్లింపుల కోసం అప్లోడ్ చేశారన్నారు. వెంటనే ఈ రూ.14.50 కోట్ల నిధులు విడుదల చేసి.. పనులను పునః ప్రారంభించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించారు. రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని.. చెరువులకు నీరందించే విషయంలో రాజీ ఉండదని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## ప్రథమ చికిత్స
# మాత్రమే చేయాలి

**- ఆర్.ఎం.పీ. లకు డీఎంహెచ్ ఆదేశాలు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని పట్టణంతో పాటు ఐదు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని డీఎంహెచ్ ఓ ఈబీ దేవి ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న ఏపీ ఎన్జీఓ హోమ్ లో మంగళవారం నియోజకవర్గ స్థాయి ఆర్ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆర్ఎంపీలు పరిధికి దాటి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. ఈ నియోజకవర్గంలో ఆర్ఎంపీ లు చేసిన వైద్యం వికటించి ఇద్దరి ప్రాణాలు పోయినట్లు మీడియాలో కథనాలు కూడా వచ్చాయన్నారు. అంతకు ముందు ఫిబ్రవరి 28వ తేదీన ఆర్ఎంపీ వైద్యం వికటించి పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియా కు చెందిన పూజారి విజయ్ కుమార్ (28) మృతి చెందిన సంఘటనపై విచారణ చేసినట్లు ఆమె తెలిపారు. 'ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుడు మృతి" అనే శీర్షికన పత్రికల్లో వచ్చిన వార్తలపై 15వ వార్డు లో ఉన్న సచివాలయంలో మృతుడి భార్య శిరీష , మృతుడి తల్లి లక్ష్మీ దేవితో పాటు కుటుంబసభ్యులను పిలిపించి విచారించినట్లు ఆమె తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్ఎంపీ వైద్యులు చన్నవీర అందుబాటులో లేరని, హైదరాబాదు వెళ్లినట్లు తెలిసిందన్నారు. మరొక్కమారు వచ్చి ఆయనను కూడా విచారిస్తామని ఆమె తెలిపారు.

**ఇదీ ఒక విచారణేనా?**

ఆర్ఎంపీ వైద్యం వికటించి 4 రోజులు పూర్తి అయిన తరువాత డీఎంహెచ్ ఓ తీరికగావచ్చి విజయకుమార్ మృతి చెందిన ఘటన సమయంలో తల్లి లక్ష్మీదేవి, భార్య శిరీషతో పాటు కుటుంబసభ్యులు మీడియాకు చెప్పిన వీడియోలు చూపినా డీఎంహెచ్ ఓ ఆ దిశగా విచారణ చేపట్టకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ఆమెకే తెలియాలి. దీన్ని విచారణ అంటారా? అంటూ అక్కడికి వచ్చిన వారు పరిహసించారు.



బాధిత కుటుంబసభ్యులను విచారిస్తున్న డీఎంహెచ్ ఈబీ దేవి

**ప్రాణం ఖరీదు రూ.3 లక్షలే :**

ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుడు మృతి చెందిన ఘటన పై అధికార పార్టీ నాయకులు రంగంలోకి దిగారు. ఎందుకంటే వైద్యం చేసిన ఆర్ఎంపీ వైద్యులు చన్నవీర కూడా 29 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ బళ్లారి జ్యోతి భర్త కాబట్టి. అదికాకుండా ప్రస్తుత మున్సిపల్ చైర్పర్సన్ ను అవిశ్వాసం ద్వారా దించితే, బళ్లారి జ్యోతిని మున్సిపల్ చేర్ పర్సన్ గా చేయాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి కాబట్టి. అందుకే చన్నవీరపై ఎలాంటి మచ్చలేకుండా చేయాలని మృతుడు పూజారి విజయ్ కుమార్ కుటుంబానికి మాయమాటలు చెప్పి, నయానో, భయానో ఒప్పించి ఆరోజు రాత్రి సంబంధిత ఆర్ఎంపీ వైద్యులు చన్నవీర సమక్షంలోనే రాత్రి 2 గంటల వరకు పంచాయితీలు చేశారు. చివరకు విజయ్ కుమార్ ప్రాణానికి కేవలం రూ.3 లక్షలు విలువ కట్టి, మా ప్రభుత్వం అధికారంలో ఉంది మీ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేస్తామని ఒప్పించారు. అయితే వాస్తవాలను విచారించి కుటుంబానికి న్యాయం చేయాల్సిన జిల్లా అధికారులు కూడా తూతూ మంత్రంగా విచారణ చేపట్టి చేతులు దులుపుకోవడం కొసమెరుపు.

## భావితరాల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే..
## ప్రతిభను ప్రపంచానికి చూపించాలి..



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులే రేపటి భావితరాల భవిష్యత్తు మార్చే పౌరులుగా వెలగొందుతారని వక్తులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విగ్నాన్ పాఠశాలలో మంగళవారం క్రియేటివ్ మైండ్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ ఎంపిడీఓ నరేంద్రకుమార్, రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరేక్టర్ డివి ఆంజనేయులు, జిల్లా వైసిపి గ్రీవెన్స్ సెల్ అద్యక్షులు, మాజి సర్పంచు రమాకాంత్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ లక్ష్మినారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామాంజినేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్నాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణవేణి మల్లికార్జునలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ కు సంబంధించి ప్రాజెక్టులను ఏర్పాటు చేసి అక్కడికి విచ్చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు ప్రతి ఒక్క విషయంపై క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పర్యవేక్షించి తమ సంతోషాలను వ్యక్తపరిచారు.

## రోడ్డు భద్రత నిబంధనలను పాటించండి.. ఎస్ఐ



**రామగిరి మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతా నిబంధనలను తప్పకుండా పాటించండి అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు . సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో మాదిరిగా రామగిరి మండల పరిధిలో కూడా ట్రాఫిక్ నియమాల అమలును మరింత కఠినతరం చేయాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను తప్పకుండా పాటించి, అనవసరమైన జరిమానాలకు గురికాకుండా ఉండాలని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేస్తున్నారు. మార్చి ఒకటి నుండి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. .రామగిరి మండల ప్రజలు, వాహనదారులు ఈ నిబంధనలను పాటించి, రోడ్డు భద్రతను కాపాడాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. మార్చి ఒకటి నుండి సీసీ కెమెరాల ద్వారా కూడా ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షించి, జరిమానాలు విధించబడతాయి.కాబట్టి, ప్రజలు సహకరించి, రోడ్డు భద్రతను మెరుగుపరచేందుకు పోలీసులకు సహాయపడాలని ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలియజేశారు.

## రైలు కింద పడి మునిసిపల్ వర్కర్ మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో నివాసము ఉండు మున్సిపల్ వర్కర్ లక్ష్మీదేవి (34) అనారోగ్యంతో మృతి చెందినట్లు హిందూపురం జిఆర్పి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిఆర్పి కానిస్టేబుల్ ఎర్రి స్వామి, లక్ష్మీనారాయణ, భాస్కర్ మాట్లాడుతూ మృతి చెందిన మహిళకు పలు రకాలుగా అనారోగ్యాలకు గురి కావడం జరిగిందని, అప్పుడప్పుడు కుటుంబ కలహాలు కూడా జరిగేటివి అని వారు తెలిపారు. ఈనెల మూడవ తేదీ రాత్రి తన ఇంటి వద్ద నుండి బయటికి వెళ్లిపోయిందని, అనంతరం మంగళవారం ఉదయం ఎల్ త్రీ కేతిరెడ్డి కాలనీ రైలు పట్టాల వద్ద శవమై పడి ఉన్న దృశ్యాన్ని చూసి స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. తదుపరి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించడం జరిగిందని, అనంతరం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సవ పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మృతురాలకు భర్త కుల్లయప్ప తో పాటు కూతురు మీనాక్షి, కుమారుడు పురుషోత్తం కలరు.

## 8మంది జూదరుల అరెస్ట్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కేతిగాని చెరువు శివారు ప్రాంతంలో జూదమాడుతున్న గొల్లపల్లి, కేతగాని చెరువు, చాలకూరు చెందిన గ్రామస్తులను 8 మందిని పట్టుకొని వారి నుండి రూ.26,700లు సీజ్ చేసి వాళ్ళందరిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు ప్రకటనలు తెలియజేశారు. ఎవరైనా మండలంలో ఆర్గనైజ్డ్ గ్యాంబ్లింగ్ ఆడిన యెడల వారిపై కొత్త బి ఎన్ ఎస్ చట్టం సెక్షన్ 112 ప్రకారం కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పశువుల మేతకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోగల చందకచర్ల పంచాయతి భీమరాయనపల్లి గ్రామానికి చెందిన రైతు కె.సంజీవప్ప పశువుల కోసం నిల్వ ఉంచుకున్న మేతకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలి బూడిదైపోయింది.ఈ విషయంపై రైతు కె.సంజీవప్ప 25 వేల నుండి 30 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాకు జరిగిన ఈ నష్టానికి సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

## హెూంగార్డు కుటుంబానికి చెక్కు పంపిణీ




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డ్ చెన్నప్ప కుటుంబానికి జిల్లా ఎస్పీ వి.రత్న చెక్కు అందజేశారు. కొత్తచెరువు మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెన్నప్ప 2024 జులై 15న అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ హెూంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ కింద రూ, 15,000 ల చెక్కును చెన్నప్ప భార్య చంద్రకళకు జిల్లా ఎస్పీ వి రత్న అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వలి, హెూంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు, పాల్గొన్నారు

## అగలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



అగలి మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్లు శివానంద,గాయత్రి ల ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు మంగళవారం ఆశాడే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ కౌమారదశ బాలికల ఆరోగ్యం పోషణ హక్కులు లింగ వివక్షత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో 11 రకాల వ్యాధులకు ఇచ్చే టీకాల గురించి వివరించారు. డాక్టర్ గాయత్రీ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీ లను గుర్తించి వారిని ఆసుపత్రి ప్రసవాలకు తీసుకురావాలని గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలు అంగనవాడి కేంద్రంలో మరియు పాఠశాలలో ఇచ్చే ఐరన్ మాత్రలు సిరప్ విటమిన్ ఏ ద్రావణం పంపిణీ సేవలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆశాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివానంద,గాయత్రి, పి హెచ్ ఎన్ లక్ష్మీ దేవమ్మ, సూపర్వైజర్లు నరసారెడ్డి, జయమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చావడి నిర్మాణానికి ఆర్థిక సాయం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని గొల్లవారి పల్లి దళిత వాడలో నూతనంగా నిర్మిం చిన శ్రీ ధనకొండ గంగమ్మ తల్లి చావడి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజి రెడ్డి రూ. 75 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆ మొత్తాన్ని యువ నాయకుడు సమర సింహారెడ్డి చేతులమీదుగా మంగళవారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కనసారివారి పల్లి వద్ద వెలసిన దొనకొండ గంగమ్మ తల్లి గొడుగులు ఉంచడానికి గ్రామంలో చావడి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం జి రెడ్డి ఆర్థికంగా అన్నీ విధాలుగా అండగా నిలిచారని కొనియాడారు. ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి, నాయకులు రామకృష్ణ, రామనప్ప, పెద్దప్పల్ల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించండి



పుట్లూరు,మేజర్ న్యూస్ : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు సూరి కోరారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ రైతులు పండించిన మిరప,పత్తి తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు రైతులు పంట పండి మార్కెట్ కెళ్ళితే గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను నట్టేట ముంచుతుందని ప్రభుత్వాలు వెంటనే రైతుల పాదయాత్ర ఉరవకొండ నుండి అనంతపురం కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. రైతులు పండించిన పంటలన్నిటికీ గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట చౌదరి,సూరి, భాస్కర, పెద్దయ్య, ఆదినారాయణ,కుళ్లాయప్ప, నాగభూషణ్, కుల్లాయి రెడ్డి,సన్న రంగప్ప,రాముడు , పెద్దపులి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాపంగా మారుతున్న రసాయన వ్యర్థాలు





**పరిగి మేజర్ న్యూస్:**కలుషిత నీరు రైతులు పొలాల్లోకి వెళ్లడంతో పండించే పంటలకు శాపంగా మారుతుంది పరిగి మండలం బోరెడ్డి పల్లి చెందిన రైతులు భూముల్లోకి కలుషిత నీరు భూమిలోకి ఇంకిపో వడంతో భూగర్భ జలాలు విషతుల్యం అవుతున్నాయి. టెక్సపోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ గార్మెంట్స్లో 1650 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు.అంత బాగుంది కానీ రైతులు ఏ పాపం చేశారో తెలియదు కానీ ఈ ఫ్యాక్టరీ వల్ల సరిగా పంటలు పండించలేక పోతున్నారు. ఈ ప్రైవేటు వస్త్ర పరిశ్రమ నుంచి విడుదలవుతున్న వివిధ రంగులతో కూడిన వ్యర్థపు నీరు బోరెడ్డిపల్లికి సమీపంలోని ఫ్యాక్టరీ కి సంబంధించిన ఇంచు మించు 11 ఎకరాలు ఆ కలుషిత రసాయన నీటిని వదులుతున్నారు. అక్కడికి వెళ్లి చూస్తే రైతు పొలాల్లోకి యదేచ్చగా పక్కన జయమంగళి నదిలోకి కలుస్తు న్నాయి. దీనికి సంబంధించి కొంతమంది రైతులు ప్రశ్నిస్తే త్వరలోనే ఇక్కడికి వదలకుండా చర్యలు తీసుకుంటామంటూ సంవత్సరాలు గడిపేస్తున్నారు. గతంలో కోడిగేనహల్లి పంచాయతీకి సంబంధించి పంచాయితీ కార్యదర్శి నారాయణ రెండుసార్లు నోటీసులు ఇవ్వడం కూడా జరిగిందని ఎంపీడీవో కార్యాలయంలో తెలిపారు. రాబోవు రోజుల్లో జయమంగళి నదిలో వదలమని చెప్పడం ప్రస్తుతానికి ఆ ఫ్యాక్టరీ లోనే వ్యర్థాలను ఫిల్టర్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని 1 సంవత్సరం నుంచి చెప్పుకుంటూనే కాలం గడిపేస్తున్నారు. ఈ ప్రాంతంలో మల్బారి పంటలు మొక్కజొన్న వరి రాగి పుష్పలంగా పండించే రైతులు ఇప్పుడు ఈ కలుషితమైన నీరు భూగర్భ జలాల్లో ఇంకడంతో సరిగా పంటలు పండించలేకపోతున్నారు రైతుల బాధలు పట్టించుకునే ప్రభుత్వాలు అధికారులు పూర్తిగా రోజు రోజుకి కనుమరుగవుతున్నారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలను భూమిలోకి యదేచ్చగా వదిలేస్తున్నారు. భూగర్భ జలాలు కలుషిత మవుతున్నాయి వీరి చేష్టలకు ఈ రసాయన వ్యర్థాల ప్రభావంతో త్రాగునీరు కలుషితమై వృద్ధులు చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్యానికి భారీన పడే రోజులు తొందరలోనే వస్తాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో మంచి పంటలు పండే భూములు కూడా నిస్సారమై బీడుగా మారుతున్నాయి ఒక రైతు పరిస్థితి మరింత దయనీకంగా మారింది భూమిలో సారం తగ్గిపోయి పంటలు పండటం లేదని. అదేవిధంగా మంగళవారం బోరెడ్డిపల్లికి చెందిన రైతు సత్యనారాయణ రెడ్డి అతని పొలంలోకి కలుషితమైన రసాయన వ్యర్థపు నీరు రావడంతో తాసిల్దార్ ఎంపీడీవో పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలు లాభదాయకం, ఆరోగ్యకరం

### – డీపీఎం లక్ష్మానాయక్, డివిజన్ ఇంచార్జ్ రమేష్



మడకశిర, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాల డీపీఎం లక్ష్మా నాయక్, డివిజన్ ఇంచార్జ్ రమేష్ ఆదేశాల మేరకు మండల పరిధిలో లోని ఆమిదాలగొంది యూనిట్ మరువపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసిన ఏటీఎం మోడల్ ను చందకచర్ల విఎస్ఏ అనిత, యూనిట్ ఇన్చార్జ్ మంజునాథ్ యూనిట్ సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు.. నిరంతరం ఆదాయాన్ని ఇచ్చే ఏటీఎం మోడల్లో రైతు మల్లికార్జున సాగు చేసి నా 28 రోజులకే ముల్లంగి ఆకుకూరలు పంటలు బాగా దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మల్లికార్జున మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ మోడల్లలో భాగంగా నిరంతరం ఆదాయాన్ని సమకూర్చే ఏటీఎం మోడల్ ను సాగు చేశానని, పంట సాగు చేసిన 28 రోజులకి ఆకుకూరలు,, ముల్లంగి పంట బాగా రావడంతో పంటను తొలగించా మన్నారు. ఈ ఏటీఎం మోడల్ ద్వారా రైతులు 365 రోజులు ఆదాయాన్ని సంపాదించవచ్చునని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా మెరుగైన ఆహారాన్ని కూడా పొందవచ్చునని రైతు మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో చందకచెర్ల వి ఎస్ ఏ అనిత, యూనిట్ ఇంచార్జ్ . మంజునాథ్, సిబ్బంది గోవిందప్ప, హరికృష్ణ, రైతు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆనందరావుపేట వద్ద ఆటో బోల్తా.. వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గం లోని సింగనమల మండలం ఆనంద రావుపేట వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఆనందరావుపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న అతను బాడుగ నిమిత్తం తిరిగి గ్రామానికి వస్తుండగా ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన కు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### – పీడి వరలక్ష్మి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని పీడి వరలక్ష్మి పేర్కొ న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ఎంబి క్రాస్ గ్రామ సమీపంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకురాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఒకటేనని వారి మధ్య వ్యత్యాసాలు చూపడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి కుటుంబంలో బాలికలకు విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించడంపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని, విద్యతో మహిమలు ఉన్నత శిఖరాలకు చేరుకో వడానికి దోహదపడుతుందని,అన్ని రంగాల్లో మహిళలు రాణిం చాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసీపీఓ మహేష్, ఐసిపీఎస్ నాగలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ సుదేష్ వర్మ, సూపర్వైజర్లు విజయ లక్ష్మి, సత్యవతి, గంగాదేవి, బ్లాక్ కోఆర్డినేటర్ ఎస్.లక్ష్మి, పాల్గొన్నారు.

## సత్యసాయినూరవ జయంతికి కెనడా మాజీ మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కెనడా సాంస్కృతిక భౌగోళికా మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ లో అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం అసెంబ్లీ హాల్ కు విచ్చేసిన కెనడా సాంస్కృతిక మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను ప్రత్యేకంగా కలిశారు. ఈ మేరకు కెనడా మాజీ మంత్రిని పుట్టపర్తి సాయిబాబా దర్శనార్థం రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2025 నవంబర్ లో జరిగే శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ శత జయంతోత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వా నించారు. ప్రపంచ వ్యాప్తం గా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మానవాళికి అందిస్తున్న వైద్యం, విద్య, తాగు నీటి వంటి సేవలను ఎమ్మెల్యే కెనడా మాజీ మంత్రికి వెల్ల డించారు. పుట్ట పర్తి ప్రాంతానికి తప్పకుండా విచ్చేస్తాన ని సత్యసాయిబాబా వారు అంటే తనకు ఎంతో ఇష్టమ ని కెనడా మాజీమంత్రి ఎమ్మె ల్యేతో తెలిపారని పేర్కొ న్నారు.



# అట్టహాసంగా గవిమఠం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- పంచమి మంగళవారం రాత్రి కంకణ ధారణతో ఉత్సవాలకు శ్రీకారం
- 7వ తేదీ పీఠాధిపతుల అడ్డ పల్లకి గ్రామోత్సవం...
- 9వ తేదీ గవి మఠం మహారథోత్సవం...10వ తేదీ రాత్రి లంకా దహనం







**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీగవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు స్వస్తి శ్రీ క్రోధీనామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి మంగళవారం రాత్రి అట్టహాసంగా అంకురార్పణ జరిగింది. గవి మఠం 8వ పీఠాధిపతులు శ్రీజగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ పర్యవేక్షణలో మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీమట్టం పీఠాధిపతులు కల్యాణ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది తొలుత గంగపూజ, అనంతరం కంకణ ధారణముతో ఉత్సవాల్లో మొదటి ఘట్టానికి శ్రీకారం చుట్టారు. నేడు షష్టి బుధవారం రాత్రి చంద్రమౌళీశ్వరుడు నాగాభరణం వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మార్చి 6వ తేదీ అష్టమి శుక్రవారం స్వామి నెమలి వాహనం పై విహరించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన అడ్డ పల్లకి మహోత్సవం మార్చి 7వ తేదీ అష్టమి శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు బూదగవి గ్రామం ఉప మఠం నుంచి పూజా కార్యక్రమాలు ముగించుకొని పట్టణములోని వెలిగొండ రస్తావద్ద ఉన్న విడిది మంటపమునకు చేరుట ఆనవాయితీగా వస్తోంది. అక్కడ ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వాములు, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి పీఠాధిపతులకు పాదపూజ, తదుపరి సహాయ కమిషనర్ రాణి తన చేతుల మీదుగా స్వామి వారి పాదపద్మములకు బంగారు గండ పెండేరాన్ని తొడిగి తదనంతరం అక్కడి నుంచి పట్టణ పురవీధుల వెంబడి గవి మఠం వరకు వేలాదిమంది భక్తజన సందోహం నడుమ గ్రామోత్సవం నిర్వహించనున్నారు. మార్చి 8వ తేదీ నవమి శనివారం మధ్యాహ్నం మహాగణారాధన, అదే రోజు రాత్రి బసవేశ్వర వాహనోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. మార్చి 9వ తేదీ దశమి ఆదివారం సాయంత్రం బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం మహారథోత్సవం, మార్చి 10వ తేదీ ఏకాదశి సోమవారం రాత్రి లంకా దహనము, ఆఖరుగా మార్చి 11వ తేదీ ద్వాదశి రాత్రి మంగళవారం అశ్వవాహనం, వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

**భక్తుల సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు :** గవి మఠం బ్రహ్మోత్సవాలు 8 రోజులపాటు జరగనున్న నేపథ్యంలో దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ రాణి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు ఉత్సవాలకు సంబంధించి పూర్తి వివరాలను ఖరారు చేస్తూ బుక్ లెట్, గోడ పత్రికలు, కరపత్రాలు ముద్రించి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ గవి మఠం ఎనిమిదవ పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు స్థానిక అధికార, ప్రతిపక్ష నాయకులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, పట్టణ ప్రముఖులకు గవి మఠం సిబ్బంది సాధర స్వాగతం పలికారు. విద్యుత్తు దీపాల అలంకరణకు అవసరమైన ప్రత్యేక వైరింగ్ పనులు చక్క పెడుతున్నారు. భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనపై గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భక్తులకు కనీస అవసరాలైన తాగునీరు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుపై దిశా నిర్దేశం చేశారు. అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రథోత్సవం రోజున విద్యుత్ అధికారులు నిర్దేశిత సమయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచించారు. అనంతరం గవి మఠం ప్రాంగణంలో బ్రహ్మరథం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు, అగ్నిమాపక అధికారి భీమ లింగప్ప, ఆర్ ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. గవి మఠం సహాయ కమిషనర్ రాణి బ్రహ్మోత్సవాలు సజావుగా జరిపేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చొరవతో, అన్ని శాఖల అధికారులు, వీరశైవ సంక్షేమ సమాజం, పట్టణ ప్రముఖులు, యావన్మంది సలహాలు సూచనలతో ముందుకు సాగుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# జెసి కుటుంబం ప్రత్యేక చొరవ..



- తాడిపత్రిలో పర్యటించిన కేంద్ర ఆర్కియాలజీ అధికారులు - బుగ్గ రామలింగేశ్వర స్వామి, చింతల వెంకటరమణ స్వామి దేవాలయాల పరిశీలన.. - ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి.. చైర్మన్ ప్రభాకర్ రెడ్డి చొరవకు ప్రశంసలు

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ దేవాలయంగా ఖ్యాతి వహించిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, చింతల వెంకటరమణ స్వామి దేవాలయాలను కేంద్ర పురావస్తు శాఖ ఇంజనీర్లు పరిశీలించారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో కేంద్ర పురావస్తు శాఖ ఇంజనీర్లు తాడిపత్రిలో పర్యటించారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ రెండు దేవాలయాలకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పురావస్తు శాఖ అధికారులు వీటిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం ద్వారా ఈ దేవాలయాలు మరింత అభివృద్ధి చెందడంతోపాటు పూర్వపు వైభవంతో భావితరాలకు చెరగని సంపదగా ఉంటాయి. తాడిపత్రి చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పట్టణ అభివృద్ధి విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎంతో చిత్తశుద్ధితో తాడిపత్రి మున్సిపాలిటీని దేశంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా ఆయన తీర్చిదిద్దారు. ఆధ్యాత్మిక పట్టణంగా తాడిపత్రిని తీర్చిదిద్దడం ద్వారా అభివృద్ధికి మరింత బాటలు వేసే అవకాశం ఉంది. ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శిల్పము అద్భుతమే. అలాగే మూల విరాట్ బుగ్గ రామలింగేశ్వర స్వామి లింగం కింద ఎప్పటికీ నీరు దారాగా ప్రవహిస్తూ ఉంటుంది. సువి శాలమైన ప్రాంగణంలో వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, చింతల వెంకటరమణ స్వామి దేవాలయాల కు మరింత ఖ్యాతిని తీసుకురావాలన్న చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జెసి అస్మిత రెడ్డి చొరవను పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారు.







మంత్రి అచ్చెంనాయుడు వ్యాఖ్యలు ఉపాధ్యాయ

# ఉద్యమాన్ని అవమానించేవిగా ఉన్నాయి - యుటిఎఫ్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంత్రి అచ్చెంనాయుడు యుటిఎఫ్ కు, వైసిపి ముసుగువేస్తూ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యుటిఎఫ్ కు కు వైసిపి ముసుగు వేయడం సరికాదని, వాస్తవానికి ఏపీటీఎఫ్, పి ఆర్ టి యు అభ్యర్థులకు కూటమి ముసుగు వేయడం ద్వారా అధికార పక్షమే ఉపాధ్యాయ ఉద్యమంలో చీలికలు తెచ్చిందని వారు విమర్శించారు. కూటమి బహిరంగంగా మద్దతు పలికిన అభ్యర్థి ఓటమి, వారు విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలకు చెంపపెట్టు అన్న విషయాన్ని ఇప్పటికైనా గ్రహించాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ స్వతంత్రంగా పోటీ చేసిందని దానికి యుటియఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని వారు గుర్తు చేశారు. యుటిఎఫ్ ఏ అధికార, ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా ఉండదు అని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేటువంటి సంస్థ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడే సంస్థ అని, యుటిఎఫ్ కు రాజకీయాలు అంటగట్టడం సరికాదు అని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయ కోణంలో చూసేవారికి, మన ఎన్నికలను కూడా రాజకీయంగా మార్చిన వారికి యుటిఎఫ్ ను కూడా అదే పద్ధతిలో చూడటం గర్హనీయం అని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఈ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన యుటిఎఫ్ స్థైర్యం దిగజారదని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యా వినాశకర విధానాలనే ఈ ప్రభుత్వం కొనసాగిస్తూ మరింత ప్రమాదకరంగా అమలు చేస్తున్నదని, వాటిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే దిశగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని వారు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, సాయి గణేష్, మునిసిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లె రామాంజినేయులు, నాయకులు లక్ష్మయ్య, రాంప్రసాద్, రామాంజినేయులు, హరిశంకర్, ప్రదీప్ కుమార్, వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావ

# దినోత్సవాన్ని విజయవంతం చేయండి

- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 14వ తేదీన పిఠాపురం చిత్రాలలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్చార్జిలతో, పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యు, వీర మహిళలు, ముఖ్య నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీ విని ఎరుగని రీతిలో పవన్ కళ్యాణ్ పేరు జనసేన పార్టీ గురించి దేశవ్యాప్తంగా చేర్చుకునే విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా పిఠాపురానికి లక్షల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. త్వరలో హిందూపూర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఇన్చార్జిల ఆధ్వర్యంలో పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో సమావేశాలు నిర్వహించేలా చర్యలు కూడా చేపడతామని తెలిపారు.

# అక్రమంగా చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

-ప్రముఖ పర్యావరణ వేత్త
రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అక్రమంగా చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా సా మిల్లులలో నిలువ ఉంచితే సామిల్లులపై చర్యలకు ఆదేశించాలని, లక్షలు విలువ చేసే చెట్లను ఇటుక బట్టీలలో కాలిస్తే అధిక మొత్తములో జరిమానాలను విధించాలని కోరుతూ ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం డివిజన్ వ్యాప్తంగా వాల్టా చట్టాన్ని ధిక్కరించి ప్రతిరోజు కొన్ని వేల చెట్లను ఇష్టానుసారం నరికేస్తున్నారు అని తెలిపారు. దేశంలోనే రెండవ కరువుజిల్లా ఈ జిల్లా కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు నివారణాచర్యలకోసం ఎంతో ప్రజాధనాన్ని వినియోగిస్తూ ఉన్నారని, అలాంటిది ధర్మవరం డివిజన్ పరిధిలో వాల్టా చట్టాన్ని ధిక్కరించి, ప్రతిరోజు వేలచెట్లనునరికి కళ్ళ ఎదుటే దారుణం జరుగుతున్నా ఇంతవరకు చర్యలు చేపట్టి లేకపోవడం దారుణం అని తెలిపారు. కొంతమంది స్వార్థపరు లైన వ్యాపారస్తులు, సంబంధిత అటవీ అధికారుల వల్ల కరువు జిల్లాలో కోట్ల జీవరాసులకు తీరని నష్టం జరుగుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా సామిల్లులనుండి ఇటుక బట్టీలనుండి పక్క రాష్ట్రాలకు కలప తరలించే వారినుండి అధిక మొత్తంలో మామూళ్లకు అలవాటు పడిన అలాంటి అధికారులు కరువు జిల్లాలో ప్రకృతితో ఆడుకుంటున్నారు అని మండిపడ్డారు. రక్షిస్తామని ప్రమాణం చేసి భక్షిస్తున్నారు అని మండిపడ్డారు. ఇప్పటికైనా తమరు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ప్రకృతిని కాపాడమని వారు తెలిపారు. అనంతరం ఆర్డిఓ తక్షణం స్పందించిన వారు స్పెషల్ టీంకై ఏర్పాట్లు చేయమని ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఇలాంటి ప్రాంతాలలో మీలాంటి వారి ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందుకోసం మీరు చెప్పిన విషయంపై రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- న్యూరాలజీ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆరోగ్యం పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని న్యూరాలజీ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయి నగర్, సాయిబాబా గుడి దగ్గర గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యందు ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరమును హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరంలో మెదడు, వెన్నుపాము, నరముల వ్యాధి విభాగములలో వైద్య చికిత్సలను అందిస్తూ, వాటికి తగ్గ మందులను, సలహాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. కల్తీ ఆహారం, కల్తీ మద్యం, సిగరెట్లు, మద్యపానం లాంటివి ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయన్నారు. ప్రతి రోగమునకు తగ్గ వైద్య చికిత్సలను వైద్య నిపుణుల డాక్టర్ చే మాత్రమే అందించుకోవాలని, ఆర్ఎంపీ డాక్టర్లను సంప్రదించడం, సొంత వైద్యం చేయించుకోవడం ప్రాణానికే ముప్పు అని తెలిపారు. అనంతరం స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు మాట్లాడుతూ ఇటీవలే ధర్మవరంలో ప్రజల కోరిక మేరకు స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని, మొట్టమొదటి ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరమునకు 180 మంది రోగులు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు మాకు అత్యంత ప్రీతి పాత్రమైన వారు అని, వారికి అత్యంత విశ్వసనీయమైన సేవలు అందించడం మా ధ్యేయము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది బాబా ఫక్రుద్దీన్, దిల్దార్ పాల్గొన్నారు.

## నూతన రథం నిర్మాణమునకు విరాళం

కూడేరు మేజర్ న్యూస్ : స్థానిక కూడేరు మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవము నిర్మాణం కొరకు భక్తులు విడివిడిగా విరాళాలు భారీగా అందజేస్తున్నారు, నూతన రథ నిర్మాణం కోసం కూడేరు గ్రామ నివాసి బోయ శ్రీరాములు కుమారుడు పెద్దాయప్ప గారి శ్రీనివాసులు 25,116 రూపాయలు నగదును రథంనిర్మాణం, కొరకు కార్యనిర్వాహకులైన కుసాలు నాగరాజు, కుమ్మర ఓబులప్ప, అంకే రమేష్, నరసింహులు, బట్టల షాపు సుధాకర్ నాయుడు గ్రామ ప్రజలుగ్రామపెద్దలకుసోమవారంసంగమేశ్వర స్వామి ఆలయంలో అందజేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా నూతన రథం నిర్వాహకులు కుసాలు నాగరాజు, కుమ్మర ఓబులప్ప మాట్లాడుతూ, నూతన రథం నిర్మాణం కొరకు స్వామి వారి భక్తులు నగదు విరాళంగా గాని, రథ 0 నిర్మాణం కొరకు సామాగ్రి గాని అందజేయవలసిందిగా భక్తులను కోరారు, విరాళం అందజేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ, నూతన రథ నిర్మాణానికి నా వంతుగాసహాయ దేవుని కార్యక్రమానికి అందజేసినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మహేష్ స్వామి ప్రత్యేక పూజలు పాల్గొని ఆయనను అభినందించారు.



## ముత్యాలమ్మ దేవాలయం దగ్గర సిసి రోడ్డు నిర్మాణం



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఈ పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం నందు ఎస్సీ కాలనీ యందు ముత్యాలమ్మ దేవాలయం ఆవరణమునందు చాలా అధ్వానంగా ఉండడంతో ఈ విషయంపై ముత్యాలమ్మ దేవాలయం ఆవరణమంతయు సీసీ రోడ్డుతో నిర్మించాలని ఎస్సీ కాలనీ తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కు, అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు పయ్యావుల శ్రీనివాసులు కోరడం జరిగినది, ఆయన ఆదేశాల మేరకు, శ్రీధర్ చౌదరి సూచనల మేరకు ముత్యాలమ్మ దేవాలయం ఆవరణమంతా సిసి రోడ్డు నిర్మించడం జరిగినది, ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీవాసులు పయ్యావుల శ్రీనివాసులకు శ్రీధర్ చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

లోక్ అదాలత్ లో ఎక్కువ

# కేసులు రాజీ అయ్యేలా చూడండి: ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:-శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మార్చి 8న వ తేదిన కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని అందులో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ వి .రత్న ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చాంబర్లో జిల్లా లోని డీఎస్పీ లు,సిఐలు ,ఎస్ఐల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్చి 8,న జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందనిజాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికి తెలియజేయాలని సూచించారు. ఇందులో ఎక్కువ కేసులు పరిష్కారానికి చొరవ చూపే సిబ్బందికి ప్రోత్సాహాలు కూడా ఉంటాయని సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్పి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి , డి సిఆర్బి సిఐ శ్రీనివాసులు లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.



## ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల్లో ఉన్న ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు,కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో కార్మికునికి రూ. 15 వేలు వాహన మిత్ర వెంటనే ఇవ్వాలన్నారు.కార్మికులకు ఇబ్బంది కలిగించేవిధంగా ఉన్న జిఓ నెం 21,31 లను వెంటనే రద్దు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినా తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు, విపరీతంగా చలానాలు పెంచి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 849 గెజిట్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఇప్పటివరకూ పెండింగ్ లో ఉన్న చలానాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్,నగర అధ్యక్షులు దుర్గా ప్రసాద్,నాయకులు రమణ నాయక్, రఘు, నరసింహ, భాషా, షర్ఫాస్, హస్మత్ బీ,గోవిందా నాయక్, ఓబులేసు, ఆది, బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### – రాష్ట్ర ఏడికి ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ కు మంగళవారం అమరావతిలోని ఆయన చాంబర్లో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ రెగ్యులర్ కార్మికులు సరెండర్ లీవ్ గురించి కమిషనర్ ను అడిగారు. అనంతపురం అర్బన్ పరిధిలో విస్తీర్ణం పెరిగిన దృష్ట్యా అదనపు కార్మికులను నియమించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఆప్కాస్ లో చేర్చాలని కోరారు. క్లాప్ ఆటోస్ నాలుగు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు బ్యాంకు లోన్లు మంజూరు చేయాలని, స్కిల్డ్ సెమిస్కిల్డ్ జీవో గురించి కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి .తిరుపాలు, జిల్లా అధ్యక్షులు అజయ్, ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, మున్సిపల్ కార్మికులు. నాయకులు పాల్గొన్నారు.

## అగళిలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం

అగళి మేజర్ న్యూస్: స్థానిక గ్రామ సచివాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో సంతకాలు చేయించి బాలికల విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ మాట్లాడుతూ బాలికల విద్య, వారి ఉన్నతి, సామాజిక భద్రత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో,బేటి పడావో పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో మహిళలకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. కాలంతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఇందుకు చదువు ఒక్కటే దోహదపడుతుందని ఆయన తెలిపారు.బాలికల విద్యపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడం హర్షనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నరసమ్మ, రంగమ్మ, సావిత్రమ్మ, రమామణి,శోభ వీఆర్వో దొడ్డే గౌడ,పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్,విద్యుత్ లైన్ మాన్ నరసింహమూర్తి, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే మహిళలే సాగనంపుతారు

### – ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు అధికార దాహంతో పేదల ఇళ్లస్థలాల మంజూరుతో ఇంటి నిర్మాణం ఖర్చు కోసం రూ. ఐదు లక్షలు అధికారాన్ని చేపట్టిన వెంటనే గ్రామ, పట్టణాలలో నివశించే పేదలకు ఇచ్చి ఆదుకొంటామని చెప్పిన వాగ్దానము అధికారము చేజిక్కించుకొని తొమ్మిది నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎక్కడా పేదలకు స్థలాలు ఇచ్చినట్లు దాఖలాలు లేవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర విమర్శ చేశారు. మంగళవారం రాప్తాడు నియోజకవర్గ సిపిఐ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డీఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి వేలాది పేదలు ఇంటి జాగా కోసం తరలి వచ్చిన వారినుద్దేశించి జగదీష్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రిగా అమలు చేయాలనే ప్రధాన డిమాండు నగరాలలో ఇళ్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు ప్రకారము అందచేయకుండ విస్మరిస్తే మహిళలే ఇంటికి సాగనంపుతారని జగదీష్ హెచ్చరించారు. కూడు, గుడ్డ, నీడ నినాదంతో సిపిఐ నిరంతరము పేదల పక్షాన పోరాటం చేస్తుందని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పేదల పక్షాన సిపిఐ చేపట్టిన ఈ పోరాటానికి మహిళలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా ధర్నా కార్యక్రమానికి తరలి వస్తున్నారన్నారు..సి పిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ వేల మందితో పేదోళ్లు ఇంటి స్థలము, పక్కా ఇంటి నిర్మాణం కోసం సిపిఐ పిలుపును అందుకొని వచ్చారంటే ఇంటి సమస్య ఏ స్థాయిలో ఉందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ పేదలకు బలమైన భరోసా ఇచ్చిందని పట్టణ ప్రజలకు రెండు సెంట్ల నివేశ స్థలం ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తామని నమ్మ బలికిందన్నారు. అధికారంలోకి వచ్చాక కూడా



ప్రతి కేబినెట్ మీటింగ్ లో పేదవాళ్ళను గుర్తించి పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని రాజకీయాలకు అతీతంగా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం మండలంలోని సోమలదొడ్డి సర్వే నెం. 113–3జి, ఇంద్రజిప్రా నగర్, రాచానపల్లి తదితర ప్రాంతంలోఇప్పటికే గుడిసెలు వేసుకొని 15 సవంత్సరాలుగా కాపురము ఉంటున్న పేదలకు ఇంటి పట్టాతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.ఐదు లక్షలు మంజూరు చేయాలని మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పేదల తరుపున ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్యేలు ,రెవెన్యూ ,హౌసింగ్ ,మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని లబ్దిదారు గుర్తించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కుళ్లాయి స్వామి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వి.కె.కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, సమానత్వం కోసం పోరాటాలు వేగవంతం చేద్దాం

### – ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళా సాధికారత, సమానత్వం కోసం పోరాటాలు వేగవంతం చేద్దామని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి దుర్గాభవాని పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏపీ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పి దుర్గా భవాని , ప్రిన్సిపల్ ప్రశాంతి, న్యాయవాది పద్మజా పాల్గొని మాట్లాడారు. "మహిళా సాధికారత దిశగా సమానత్వం కోసం చేసే పోరాటాలను వేగవంతం చేద్దాం" అని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది..ఈ రెండు నినాదాల దిశగా కార్యక్రమాలు రూపొందించుకుని ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, రాష్ట్ర వ్యాపితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు జరుపుకోవాలని మహిళా సమాఖ్య పిలుపునిచ్చిందన్నారు. నేడు దేశంలో అత్యాచారాలు,గంటకు ఒక వరకట్న హత్య ,ఇంకా 80%మంది మహిళలు భర్త చేతిలో హింసకు గురి అవుతున్నారన్నారు.రోజుకు 34 మంది ఏదో ఒక పేరుతో హత్యలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేరం రుజువు అయ్యి శిక్షలు పడుతున్నది 23.5 %మాత్రమే. అంతర్జాతీయ లింగ సమానత్వ సూచికలు భారత దేశం 108/193 గా వుందన్నారు.



ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే కొనసాగితే భారత దేశం లో సమానత్వం సాధించడానికి 2158 వరకు పట్టవచ్చని నిపుణుల అంచనా..స్త్రీ భద్రత రక్షణ కల్పించే విషయం లో లింగ సమానత్వం, మహిళా సాధికారత కోసం పాలకులు చిత్త శుద్ధితో వ్యవహరించకపోతే వ్యవస్థ మొత్తం పక్షవాతం తో బాధ పడుతున్న రోగిలా మారే ప్రమాదం ఉందన్నారు..కనుక పాలకులు అభ్యుదయ వాదులు , మహిళా భివృద్ధే లక్ష్యంగా,మహిళా సంక్షేమమే ధ్యేయంగా ,సమానత్వం ,సాధికారత ల కోసం చిత్త శుద్ధి తో కృషి చేయాలని, మహిళా హక్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాప్తాడు సమీపంలో జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొన్న సంఘట నలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. మరో వ్యక్తి అదృశ్యమైనట్లు బాధితులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరు నుంచి రాజస్థాన్ లోని అల్వార్కు లారీ బయలుదేరింది. అనంతపురం నగర శివారులోని జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని వెనుక వైపు నుంచి మరో లారీ ఢీకొనడంతో రాజస్థాన్లోని అల్వార్ కు చెందిన రాహిల్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి అర్బాజ్ తీవ్ర గాయాల తో బయటపడ్డాడు. వారితోటి ప్రయాణం చేస్తున్న బషీర్ అనే వ్యక్తి





అదృశ్యమైనట్లు వారు తెలిపారు. అతని ఫోన్ పనిచేయడం లేదని తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్య సేవల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## అందరి భాగస్వామ్యంతో పట్టణ పర్యావరణ పరిరక్షణ వేదిక ఏర్పాటు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పట్టణీకరణ, సామాజిక బాధ్యత లోపించడం, నిర్లక్ష్యం తదితర కారణాల వల్ల పట్టణ వాతావరణంలో ఏర్పడుతున్న దుష్ఫలితాలను, వివిధ రకాల కాలుష్యం నివారణకు అన్ని వర్గాల వారికి భాగ స్వామ్యం కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణ వేదికను ఎంఈఓ రమణప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనో హర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో వివిధ వర్గాల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయనున్న పర్యావరణ పరిరక్షణ వేదిక పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వాతా వరణ పరిరక్షణ లో ప్రముఖ పాత్ర వహించే చెట్ల ప్రాముఖ్యతను గుర్తించక నరికి వేయడం, వాహనాల సంఖ్య పెరిగిపోవడం, పరిశుభ్రత పాటించక పోవడం, విధివిగా మొక్కలు పెంచకపోవడం, కర్బన ఉద్ధారాలు పెరగడం వలన భవిష్యత్తులో పట్టణంలో నెలకొని వాతావరణ, నీటి, పరిసరాలు కాలు ష్యానికి నెలవు కానున్నాయని, తద్వారా ఏర్పడబోయే దుష్పరిణామాలను నివారించడానికి ప్లాస్టిక్ వినియోగం అరికట్టడం, కాలుష్య నివారణకు, రానున్న తరాల వారికి ఆరోగ్య వంతమైన సమాజాన్ని అందించడానికి వివిధ వర్గాల వారి భాగస్వామ్యంతో సేవా భావంతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం అభినందిస్తున్నా అన్నారు, పర్యావరణ పరిరక్షణ వేదిక పేరిట ఏర్పాటు చేస్తున్న కమిటీ స్వతంత్ర, సేవా విభాగమని, కమిటీ రూపొందించుకున్న ఆశయాల సాధన కోసం వివిధ ప్రభుత్వ శాఖల, ప్రజా ప్రతినిధులు, సేవా నిర్ది కలిగి న వారిని భాగస్వాములు చేస్తూ దానికి ప్రత్యేక బైలాస్, రిజిస్ట్రేషన్, ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. దీని ద్వారా పరిసరాల పరిశుభ్రత, వాతావరణ కాలుష్య నిరోధం, వంటి చర్య లు చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా పట్టణంలో ప్రశాంత ఆహ్లాదకరమైన వాతావరణ కల్పన నెలకొంటుంది అని ఆజా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర, చిన్న సుంకన్న, నారాయణ, నరేష్, కుళ్లాయప్ప, సీఆర్పీ బాబ్జాన్, విద్యార్థులు హైదరవల్లి, ఇంద్రసేన, సిద్దయ్య, వివిధ వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వాతావరణ పరిరక్షణ తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు.

## చిరు వ్యాపారులను కాపాడండి

### – సిపిఎం, సిఐటీయు నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని చిరు వ్యాపారులను కాపాడండాలని సిపిఎం నగర కార్యదర్శి వి రామిరెడ్డి, సిఐటీయు నగర కార్యదర్శి ముత్తుజ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రభుత్వ సరోజనాస్పత్రి ఎదుట ఉన్న తోపుడుబండ్ల వ్యాపారులను తొలగించాలని మున్సిపల్ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారు నిరసన తెలిపారు. తోపుడుబండ్ల చిరు వ్యాపారాలతో కలిసి వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో 20 సంవత్సరాలకు పైగా తోపుడు బండ్ల పైన వ్యాపారం చేసుకుంటున్న వారిని తీసివేయాలని మున్సిపల్ అధికారులు చెప్పడం అన్యాయంగా ఉందన్నారు. అంబులెన్స్ వాహనాలు, ఆటో లో తీసేయాలి అనడం రోగులకు అసౌకర్యం అని అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేదవారికి తక్కువ ధరలకే తినుబండారాలను 20 సంవత్సరాల పైగా వారు అందిస్తున్నారని తెలిపారు. అధికారులు మారినప్పుడల్లా ఈ విధంగా వ్యాపారుల మీద కార్మికుల మీద అధికారులు జులుం చేయడం పరిపాటైపోయింది అని విమర్శించారు. పెద్ద పెద్ద వ్యాపారాలు వచ్చిన తర్వాత తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసుకునే వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా వుందని ,రాపిడో తో ఆటో కార్మికుల భవిష్యత్తు అంధకారమైనదని, అంబులెన్స్ కార్మికులకు రక్షణ లేకుండా ఉన్నదని విమర్శించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా అధికారులు వ్యాపారుల మీద జులుం చేయడం మంచి పద్ధతి కాదని తెలిపారు. తోపుడు బండ్ల వ్యాపారుల మీద ఎవరు పెత్తనం చేసిన సిపిఎం పార్టీ ఎదురు నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు శివారెడ్డి, అంబులెన్స్ యూనియన్ నాయకులు జిలాన్ ,జయ, గోపాల్, అనిల్ ,సలీం తోపుడు బండ్ల యూనియన్ నాయకులు వెంకటరత్నం, రామాంజి, రవి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ భూ అక్రమాలపై సీనియర్ ఐఏఎస్‌చే దర్యాప్తు చేయించాలి

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి కి చెందిన నిరక్షరాస్యులు, నిరుపేదలు, గిరిజనులకు చెందిన సుమారు 200 ఎకరా లను ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ ఆక్రమించుకొని, అక్రమంగా తన వారి పేరిట నమోదు చేయించుకు న్నారని, ప్రభుత్వం వీటిపై ఐఏఎస్ అధికారి చేత సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని, ఈ విషయంపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రకాష్ కి ఏడో తేదీన నివేదిక అందజేస్తామని, వారి స్పందన మేరకు తమ కార్యాచరణ అమలు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. రామకృష్ణ మంగళవారం అడవి బ్రాహ్మణపల్లి లోని బాధిత రైతులను పరామర్శించి వారి నుండి వివరాలు సేకరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా నిరుపేదలు, గిరిజనులు, నిరక్షరాస్యులైన రైతుల భూములను సాగు చేస్తున్నారని, గతంలో ప్రభుత్వం పాసు పుస్తకాలు మంజూరు చేసిందన్నారు. సాగు లో ఉన్న, పాసు పుస్తకాలు కలిగి ఉన్నా సంబంధిత రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని రెవెన్యూ అధికారుల సహాయ సహకారా లతో సుమారు 200 ఎకరాలను తమ కుటుంబ సభ్యుల పేరిట ఎంపీపీ అక్రమంగా నమోదు చేయించుకున్నారన్నారు. భూములు కోల్పో వడంతో జీవనోపాధి కోల్పోవడంతో పాటు సంబంధిత సాగు దారులకు అందాల్సిన బ్యాంకు రుణాలు, పంట నష్ట పరిహారం, ఇతర పథకాలను లబ్ధిదారులకు అందు కుండా స్వాహా చేశారన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించాలంటూ బాధితులు ప్రజా ప్రతినిధులు, అధికా రులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. వివిధ సందర్భాలలో గ్రామాలకు వచ్చిన అధికారులకు వినతి పత్రాలు అందజేసిన వాటిని బుట్ట దాఖలు చేశారన్నారు. షావుదారులకు తెలియకుండా అక్రమంగా ఎంపీపీ కుటుంబీకులు బ్యాంకు రుణాలు, పంట నష్ట పరిహారాలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను స్వాహా చేశారు. ఆ సొమ్మును వారి నుండి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరి అక్రమాలకు సాయం అందించిన అప్పటి రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. అడవి బ్రాహ్మణపల్లి పరిధిలో 200 ఎకరాలు, మండల పరిధిలోని పలు గ్రామాలలో మరో రెండు వందల ఎకరా లు



స్వాహా చేసినట్లు తమకు ఫిర్యాదులు అందాయి అన్నారు. ఎంపీపీ భూ అక్రమాలపై సమగ్ర నివేదిక రూపొందిస్తున్నామని, వీటిపై అధికారులు సమగ్రత దర్యాప్తు నిర్వహించాలన్నారు. లబ్ధిదారులకు అందాల్సిన పథకాల సొమ్మును లబ్ధిదారులకు అందించాలని, అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు, ఎంపీపీ భూ అక్రమాలపై రెవెన్యూ మంత్రి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రకాష్ కు ఏడవ తేదీన సమగ్ర నివేదిక అందిస్తామని వీటిపై మంత్రి స్పందన అనంతరం తమ కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, మంత్రి సత్య కుమార్ యాదవ్ బిజెపి పార్టీ తరఫున శాసనసభలో ఉన్న ఏకైక మంత్రి అని తమ పార్టీకి చెందిన వ్యక్తి చేస్తున్న దురాగ తాలను గుర్తించక పోవడం దారుణమన్నారు. ఆయన దృష్టికి వచ్చిన వీడిపై ఆయన తక్షణమే స్పందించాలన్నారు. అనంత ఉమ్మడి జిల్లాలలోనే కాక రాష్ట్రంలోని సుమారు 20 జిల్లాల్లో ఇటువంటి భూ అక్రమాలపై పలు ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని సంబంధిత జిల్లా నాయకులు వీటిపై దర్యాప్తు నిర్వహించి సమగ్ర నివేదిక అందిస్తారని అనంతరం ఆ నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. అవస రమైన బాధితులను అమరావతికి తరలించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మహాదేవ్, మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు, మండల రైతు సంఘం కార్యదర్శి డాబా కృష్ణ, నాయుడు, శంకర, రమేష్, పలువురు సిపిఐ జిల్లా, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి నాయకులు కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కేజీవీపి పాఠశాలలో మహిళా సాధికారిత వారోత్సవాలు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో మంగళవారం కూడేరు సిఐ రాజు మహిళ సాధికారత వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ ్ట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా “మహిళా సాధికారిత వారోత్సవాలు పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నట్లు, మహిళా సాధికారత కు సంబంధించిన విషయాలును విద్యార్థులకు తెలియజేసి, వాటి పట్ల విద్యార్థుల యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం’ ప్రస్తుత సవాళ్ల వంటి కీలక అంశాలపై రాజుకు విద్యార్థినులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు

చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని విజ్ఞప్తి.చేశారు ఈ కార్యక్రమంలో కూడేరు సిఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,



## నాగమ్మ అంత్యక్రియలకు మీనాక్షమ్మ ఫౌండేషన్ చేయూత..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం గ్రామం నుంచి ఎవరూలేని నడవలేని స్థితిలో ఉన్న అందురాలు నాగమ్మ విషయం తెలు సుకున్న సేవా తత్పరుడు రవికాంత్ రమ ణా స్పందించి మన ఆశ్రయ అనాధాశ్ర మానికి పంపించారు. కొద్ది నెలలుగా ఆశ్రయ అనాథ ఆశ్రమంలో అనారోగ్యం తో ఉంటూ మంగళవారం తుది శ్వాస విడిచింది. సంజీవిని సంస్థ రమణారెడ్డి అంబులెన్స్ ద్వారా ఆశ్రమానికి పంపించడం జరిగింది. అంబులెన్స్ లో నాగమ్మను తీసుకెళ్లి గుత్తి రోడ్డు స్మశాన వాటికలో సాంప్ర దాయబద్ధంగా ఆశ్రయ దేవికృష్ణారెడ్డి సంజీవిని సిబ్బంది అంత్యక్రి యలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కోసం సేవా తత్పరుడు ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న మానవ తావాది అనంతపురం జిల్లా ఆదర్శ వ్యక్తి మీనాక్షమ్మ ఫౌండేషన్ ఫౌం డర్ రవికాంత్ రమణా అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు.



## ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారిగా గజ్జల శ్రీనివాస్ రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: పెనుకొండలో విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రా నికి చెందిన గజ్జల శ్రీనివా సరెడ్డి పదోన్నతి పై నల్లమాడ ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా అధికారులు, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకోవడం జరిగింది. ఈయన అమడగూరు, గాండ్లపెంట, ఒడిసి మండలాల్లో పనిచేసి ప్రజా అభిమానం ను పొందారు. ఏవో గా పదోన్నతి పొందిన శ్రీనివాసరెడ్డిని మండల కేంద్ర వాసులు అభినందనలు తెలియజేశారు.



## టిడిపి సీనియర్ నాయకుడు గుర్రప్ప ఆకస్మిక మృతి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం కేంద్రంలోని టిడిపి సీనియర్ నాయకులు నీరుగంటి గుర్రప్ప అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందారు.టిడిపిలో ఆయన 1982 నుంచి 2025 వరకు క్రియాశీలక కార్యకర్తగా పార్టీకి ఎంతో సేవ చేశారని టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ తెలియజేశారు.టిడిపి పార్టీకి ఆయన చేసిన సేవలు మరవలేనివని తెలియజేశారు.వారి కుటుంబానికి తమ ప్రగాడ సంతాపం వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అబ్దుల్ జిలాన్ ,చాకలి వెంకటేష్ , బెస్త పాపన్న,బెస్త కృష్ణమూర్తి,బెస్త నాగరాజు,విజయ కుమార్, జడేజా,మాసూల ప్రకాష్, ముంతా వెంకటేష్, ,ముని కుమార్,బోయ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధే దివాకర్ కుమార్తె వివాహానికి జనసేన అధ్యక్షులు టిసి వరుణ్‌కు ఆహ్వానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు గ్రంధే దివాకర్ కుమార్తె వివాహానికి హాజరు కావాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ కు శుభలేఖ అందజేశారు. నేషనల్ పార్క్ శిల్పారామం ఇంద్రప్రస్థ కళ్యాణ్ మండపం వేదికగా గ్రంథ రమ్య సాయిని అనంతపురం కు చెందిన జంగం రెడ్డి అజయ్ కుమార్ ఎంటెక్ అనే వరుణుడికి ఇచ్చి వివాహం చేసేందుకు పెద్దలు నిశ్చయించినారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు బలిజ సోదరులు, బంధుమిత్ర శ్రేయోభిలాషులు అందరూ హాజరుకావాలని దివాకర్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని శివపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.వారి పరిస్థితి విషమంగా వుండటంతో వారిని 108 లో అత్యవసర చికిత్స నిమిత్తం సర్వజన ఆసుపత్రికి తరలించారు. మండలంలోని పోతురాజు కాలువ గ్రామానికి చెందిన వాల్మీకి బాలముని,వాల్మీకి చౌడయ్యలు తమ పని ముగించుకుని అనంతపురం నుంచి తిరిగి స్వగ్రామానికి తమ ద్విచక్ర వాహనంలో వస్తుండగా శివపురం కొత్త బైపాస్ క్రాస్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.అయితే పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు శింగనమల పోలీసులు తెలియజేశారు.

## నాటుసారాను విడనాడండి - ఎక్సైజ్ డీసీ నాగమద్దయ్య

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నాటుసారాను విడనాడా లని ఎక్సైజ్ డీసీ నాగమద్దయ్య పేర్కొన్నారు. మండలంలోని పాళ్యంతండా గ్రామం లో మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటుసారా తయారీపై తీవ్రంగా చర్యలు తీసుకుంటామ న్నారు. నాటుసారా క్రయ విక్రయాలతో జీవితాలు చిన్నాభిన్నమవుతాయన్నారు. నాటుసారా సేవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. గిరిజన ప్రాంతాల లోని యువత నాటుసారా నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీ మునిస్వామి, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి,




తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, సీఐ మోహన్ రెడ్డి, ఆర్ఐ విజయ్, ఏపీ రాష్ట్ర గిరిజన సహకర సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం రోడ్డులో ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో రోడ్డు దాటుతున్న మహిళను చిన్నారిని ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం కళ్యాణదుర్గం రోడ్డులో రోడ్డు దాటుతున్న సమయంలో ద్వచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొనడంతో మంగ లక్ష్మి మౌనవిత అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ జంగం వెంకట్రాముడు, డీలర్ మంజు సుధీర్ రైతు సంఘం అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బులగుండ్ల శ్రీనివాసులు జన్మదిన వేడుకలను తేరు కూడలి నందు ఘనంగా నిర్వహించారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్యాంటీన్ రవి బుచ్చయ్య గారి పల్లి చంద్ర మగ్గం సూరి తలమర్ల శేఖర రామంజి యూత్ నాయకులు అంజి పసల అశోక్ ఫణీంద్ర జగా తదితరులు పాల్గొన్నారు.